నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
1
ఆదివారం | 24 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

గీతం స్కాలర్ శిల్పాకు పీహెచ్‌డీ



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని శిల్పా సొల్లేటిని డాక్టరేట్ వరించింది. 'మైక్రోస్ట్రక్చర్స్‌తో ద్రవాల ప్రవాహం యొక్క థర్మోడైనమిక్ విశ్లేషణ' అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పిం చారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్‌సైన్స్‌ని గణిత శాస్త్ర విభాగం ప్రొఫెసర్ వంశీకృష్ణ నార్ల శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్ల డించారు. ఈ సంచల నాత్మక పరిశోధన ఫ్లూయిడ్ డైనమిక్స్ యొక్క క్లిష్టమైన రంగాన్ని అన్వేషి స్తుందని, ప్రత్యేకంగా ద్రవాలు అనిసోట్రోపిక్ పోరస్ మీడియా, కేంద్రీకృత సిలిండర్లతో సంకర్షణ చెందుతున ప్పుడు మైక్రోపోలార్, జంట ఒత్తిడి లక్షణాలపై దృష్టి సారిస్తుందన్నారు. ఫ్లూయిడ్ డైనమిక్స్ రంగంలో శాస్త్రీయ పరిజ్ఞాన పురోగతికి ఈ అద్భుత శోధన దోహదపడుతుందన్నారు. కాగా గీతం విశ్వవిద్యాల యం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె. నగేష, గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోతహర్‌రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది ఆమెను అభినందించారు.

రోడ్డు పనులు బాగున్నాయి

-ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

హుస్నాబాద్ మండలంలోని పోతరం(ఎస్) గ్రామం నుంచి నాగారం రోడ్డు వరకు పీఎంజీ ఎస్‌వైలో చేపట్టిన నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా శనివారం సందర్శించారు. జనపనార మెస్ ఉపయో గించి రోడ్డు వేయడం వల్ల.. రోడ్డు ఎలా ఉందో పరిశీలించారు. కొత్త టెక్నాలజీతో వేసిన ఈ రోడ్డు పనులు బాగున్నాయన్నారు.

స్వాగతం పలికిన నాయకులు..

రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా హుస్నాబాద్ సందర్శనకు రావడంతో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ రాయిరెడ్డి రాజారెడ్డి, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మెన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు పెంచాలి



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సంబంధిత అధికారుల కు సూచిం చారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమా వేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ అధికారులతో కలెక్టర్ శనివారం సమావేశం నిర్వ హించారు. మండలాల్లోని క్లస్టర్ల వారీగా ఏఓ, ఏడీఏ, ఎఈఓ, ఆయిల్ ఫెడ్ ఇతర అధికారులతో సమీక్ష జరిపారు. కాగా జిల్లాలో ఈయేడు ఇప్పటివరకు సుమారు 2068 ఎక రాల్లో మొక్కలు నాటామని.. 2850 ఎకరాల్లో డ్రిప్-డిడి కలెక్షన్ పూర్తి చేశామని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునిత తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అత్య ంత లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును పెంచా లన్నారు. ఏఈఓలు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభాలను తెలపాలన్నారు. గ్రామాల్లో అయిల్ పామ్ సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలన్నారు. ఆయిల్ పామ్ సాగులో దశలు రైతులను ఎంపిక చేయడం, డీడీ కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే ప్రక్రియను వెంటవెంటనే పూర్తి చేయాలన్నారు. డీడీ కట్టించడమే కాకుండా ప్లాంటేషన్ జరగాలన్నారు. రోజు వారిగా ఫీల్డులో జరిగిన విషయాలను తెలుసు కోవాలని ఏఓలకు సూచించారు. బెజ్జంకి మండలంలో ఆయిల్ పామ్ సాగు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. రెండ్రోజుల్లో మండలంలో క్లస్టర్ వారీగా ఎలాంటి ప్రణాళికతో ఇచ్చిన లక్షాన్ని పూర్తి చేస్తారో.. తన దగ్గరకు వచ్చి తెలపాలని అధికారులకు హెచ్చరించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఏఓలు వారి మండలాల్లోని పనిలో వెనకబడిన క్లస్టర్లను రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. వాతావరణం లో వస్తున్న అకాల వర్షాల వల్ల.. వరి పంటకు వాటిల్లుతున్న నష్టాలన్ని తెలియజే స్తూ.. ఆయిల్ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించా లన్నారు. పెద్ద భూస్వా ములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100శాతం పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అయిల్ ఫెడ్ ఓఎస్డీ చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల ఎంపిక అక్రమాలపై విచారణ జరిపించాలి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో అనేక అక్రమాలు జరిగాయని.. ఎలాంటి ఎంక్వ యిరీ లేకుండానే ఇండ్లు ఉన్నవా రికి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూ రు చేస్తున్నారని.. వాటిపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయ రాజు, సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యా లయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించి.. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదాశివపేట పట్టణంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపికలో అనేక అక్రమాలు జరుగుతు న్నా.. జిల్లాస్థాయి అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిం చడం దుర్మార్గమన్నారు. ఇండ్లు ఉన్నవారికే డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయడం సరికాదన్నారు. గతం లో లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేసిన లిస్టులో నుంచి పేర్లను తొలగించి వేరే వారికి ఇండ్లు మంజూరు చేస్తు న్నారని ఆరోపించారు. ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో ఎందుకు బహిరంగపరచడం లేదో అధికా రులు సమాధానం చెప్పాలన్నారు. పట్టణంలో గతంలో ఇండ్ల పట్టాలు ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు పొజి షన్ చూపించలేదన్నారు. సిద్దాపూర్ గ్రామంలో ఉన్న ప్రభు త్వ భూమిలో తక్షణమే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాల న్నారు. లేని యెడల ఆందోళన చేపడ తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు రమేష్ గౌడ్, భూషణం, అశోక్, మల్లేశం, ఎండి ఖయ్యూం, ఆనంద్, మోహన్, స్వరూప, లబ్దిదారులు పాల్గొన్నారు.

'భగీరథ' కార్మికులకు కనీస వేతనమివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయాలని సీఐటీ యూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు డిమాండ్ చేశారు. ఈనెల 30 వరకు బకాయి వేతనాలు చెల్లించకుంటే పోరా టం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాగా మిషన్ భగీం థ ఎస్ఈ ఆఫీసు ఎదుట రెండు రోజు నిహర దీక్షలో భాగం గా వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎస్ఈ. రఘువీర్‌కి శనివారం అందజేశారు. బకాయి వేతనాలు ఈనెల చివరినాటికి చెల్లిస్తామని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేస్తామని, వేతనాల పెంపు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎస్ఈ హామీ ఇవ్వడంతో.. నిరాహార దీక్ష విం మించారు. అనంతరం జి. సాయిలు మాట్లాడుతూ.. జిల్లాలో 13 ఏండ్ల నుంచి రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసినా కనీస వేత నం లేదన్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.16వేలు చెల్లిస్తు న్నప్పటికీ.. కాంట్రాక్టర్లు మాత్రం కారిమకులకు రూ.9000, 10000 మాత్రమే చెల్లిస్తున్నా రన్నారు. ఈఎస్ ఐ, పీఎఫ్ అమలు చేయడం లేదని అలాంటి వారిపై చట్టప రమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిచో అక్టోబ ర్ నెలలో సమ్మె తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, సిహెచ్. రాములు, కృష్ణ, ప్రభాకర్, వెంకటేష్, శేఖర్, బిచ్చ ప్ప, సుదర్శన్, మాణిక్యం, రాములు, వివిధ పంప్ హౌస్ కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-జోగిపేట

మధ్యాహ్న భోజన కార్మికుల సమ స్యలు పరిష్కరి ంచాలని, కొత్త మెనూ ప్రకారం బడ్జెట్ కేటాయిం చాలని, పెండింగ్ బిల్లు తక్షణం విడు దల చేయాలని సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ అన్నారు. ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరవధిక సమ్మెలో పాల్గొంటామని శనివారం జోగిపేట ఎంఈఓ కృష్ణకి సమ్మె నోటిస్ అందించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాటా డుతూ 2022 మార్చి 15న అసెంబ్లీలో మధ్యాహ్నం భోజన ం పథకం కార్మిక ులకు ప్రస్తుతం పొందుతున్న వేతనంపై అదనంగా 2000 పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారన్నారు. కానీ నేటికీ చెల్లించడం లేదన్నారు. 6 నెలలుగా బకాయిలు ఉన్న చెల్లించకపోవడంతో అప్పులు చేసి వంట చేసే పరి స్థితి నెలకొన్నదనీ, తెచ్చిన అప్పుల వడ్డీలు పెరిగి పోతున్నాయన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులు విడుదల చేసి కార్మికుల ఆదుకోవాలని, గుడ్లకు అదనంగా డబ్బులు కే టాయిం చాలన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ప్రమాద బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. సావిత్రి, లక్ష్మి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ముందు మృతుని బంధువుల ధర్నా

నవతెలంగాణ-సిద్దిపేట

నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన బిక్షపతి (60) సిద్దిపేట పట్టణం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో 8 ఏండ్లుగా వార్డు బాయ్‌గా పనిచే స్తున్నారు. శనివారం విధులకు హాజరైన అతను ఉదయం అకస్మా త్తుగా కుప్పకూ లాడు. దీంతో ఆసుపత్రి సిబ్బంది అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి పంపించి.. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లేసరికే.. బిక్షపతి మృతి చెందాడు. దీంతో మృతదేహంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల ప్రజా ప్రతినిధులు ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నాకు దిగారు. ఆస్పత్రి వైద్యుడు రూ.10,000 సాయం చేస్తా అని చెప్పగా.. ఎనిమిదేండ్లుగా పనిచేస్తున్న సిబ్బందికి ఇంత తక్కువ సహాయం చేస్తారా అని ఆందోళనకు దిగారు. చివరికి ప్రజా ప్రతినిధులు వైద్యునితో మాట్లాడి నష్టపరిహారానికి ఒప్పించగా, ధర్నా విరమింప చేసి, మృతదేహాన్ని గ్రామానికి తరలించారు.

ధృవీకరణ పేర..
రేషన్ కోత



- తొలగింపు తప్పా.. నమోదు పట్టదు
- తొమ్మిదేండ్లుగా కొత్త పేర్ల చేర్పులేదు
- ఇంటికి దూరంగా ప్రభుత్వ, ప్రయివేట్ హాస్టల్స్‌లో విద్యార్థులు
- లక్షలాది మంది రేషన్‌షాపులకు వెళ్లలేని పరిస్థితి
- వలసెళ్లిన వాళ్లదీ అదే తీరు..
- చనిపోయిన వారి పేర బతికున్న వాళ్ల తొలగింపునకు కుట్ర

ధృవీకరణ పేరిట ప్రభుత్వం రేషన్ సరుకుల కోతకు పూనుకుంది. రేషన్‌కార్డుల్లో పేర్లను తొలగించేందుకు ఈకేవైసీ తప్పని సరి చేసింది. చనిపోయిన వారి పేర్ల తొలగింపు వరకైతే పర్వాలేదు...కానీ..! ఈకేవైసీ చేయని వాళ్ల పేర్లు తొలగించడమనేది పేదల నోటికాడి బువ్వను నేలపాలు చేయడమే అవుతుంది. రేషన్‌కా ర్డులున్న కుటుంబాలకు చెందిన పెద్దలు జీవనోపాధి కోసం దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలు దాటి వలసెళ్లారు. లక్షలాది మంది పిల్లలు చదువుల నిమిత్తం హాస్టల్స్‌లో ఉంటున్నారు. వీరంతా సొంతూరులోని రేషన్‌షాపుకొచ్చి ఐరీష్, వేలిముద్రలివ్వడం ఎలా సాధ్యమనేది సగటు కార్డుదారున్ని వేధిస్తున్న సమస్య. కొత్త రేషన్‌కార్డుల మంజూరీ ప్రక్రియను పట్టించుకోవడంలేదు. తొమ్మిదేళ్లైనా పాత కార్డుల్లో కొత్త పేర్లు నమోదుకు అవకాశమే దక్కలేదు. రేషన్‌కార్డుల్ని కుదించడం పట్ల ఉన్న శ్రద్ధ అర్హులైన వాళ్లకు కార్డులివ్వడం, పేర్లు చేర్చడం గురించి పట్టించుకోని పరిస్థితి ఉంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా లక్షలాది రేషన్ కార్డులున్నాయి. తెలుపు, అంతోద్యయ, అన్నపూర్ణ మూడు రకాల ఆహార భద్రతా కార్డులున్నాయి. వీటిలో తెలుపు కార్డు దారులకు ప్రతి నెలా ఒక్కో సభ్యుడికి ఆరు కిలోల చొప్పున రూపాయికి కిలో బియ్యం కేటాయిస్తున్నారు. అంత్యోదయ కార్డు మీద 35 కిలోలు, అన్నపూర్ణ కార్డుకు 10 కిలోల చొప్పున ఉచిత బియ్యం అందజేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో 378789 రేషన్‌కార్డులున్నాయి. వీటిల్లో 12 లక్షలా 35 వేలా 514 మంది వయోజనులు నమోదై ఉన్నారు. వీరికి ప్రతి నెలా 7922.778 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయిస్తున్నారు. మెదక్ జిల్లాలో 215165 ఆహార భద్రతా కార్డులున్నాయి. వీటిల్లో తెలుపు కార్డులు 201288, అంత్యోదయ 13807, అన్నపూర్ణ 70 కార్డులున్నాయి. వీటిలో నమోదైన ఉన్న 8 లక్షల మంది వయోజనులకు ప్రతి నెలా 9254.667 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయిస్తు న్నారు. సిద్దిపేట జిల్లాలో 3.80 లక్షల రేషన్‌కార్డులుండగా వీటిల్లో 12.30 లక్షల మంది నమోదై ఉన్నారు. వీరికి 8021.665 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కార్డుల్లో నమోదైన ఉన్న సభ్యుల్లో చాలా మందిని తొలగించాలని సివిల్ సప్లయి శాఖ బావిస్తుంది.

ఈకేవైసీ గందరగోళం..

రేషన్‌కార్డుదారులందరూ తప్పని సరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. ఇందు కోసం నిర్ణీత సమయాన్ని ప్రకటించిన తర్వాత వాయిదా వేసింది. ప్రతి రేషన్‌కార్డు ఉన్న కుటుంబ సభ్యులు స్థానిక రేషన్ షాపులకు వెళ్లి వేలి ముద్రలు, ఐరీష్ నమోదు చేయించుకో వాలని చెప్పింది. ఈకేవైసీ ద్వారా ప్రస్తుతం కార్డులో ఉన్న సభ్యులందరూ వేలిముద్రలు, ఐరీష్ ఇస్తే వారి పేర్లకు మాత్ర మే రేషన్ సరుకులిస్తారు. ఈకేవైసీ చేయించుకోని సభ్యుల పేర్లు ఆటోమెటిక్‌గా కార్డు నుంచి తొలగించబ డతా యని అధికారులు చెబుతున్నారు. రేషన్‌కార్డుదారులు ఈకేవైసీ చేయించుకునేందుకు రేషన్‌షాపుల వద్దకు బారులు తీరుతు న్నారు. చాలా చోట్ల ఈకేవైసీ చేయడానికి సమయం పట్టడ ం, చాలా సార్లు నమోదు కాకపోవడం, వేలిముద్రలు, ఐరీష్ నమోదు కాకపోవడంతో ఇబ్బందులు ఎదురవ తున్నాయి. ఐరీష్ మ్యాచ్ కాని వాళ్లంతా మళ్లీ ఆధార్ సెంటర్‌కు వెళ్లి ఐరీ ష్ నమోదు చేయించుకోవాల్సి వస్తుంది. సాంకేతిక సమస్య లెదురవ్వడంతో కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థులు, వలసెళ్లివారి పరిస్థితి ఏమిటీ..?

రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఈకేవైసీ చేయించుకోలేకపోతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ల, గురుకులాలు, కస్తూర్బాగాంధీ స్కూల్స్‌లో ల క్షలాది మంది విద్యార్థులు చదువు తున్నారు. ఇంటర్, డిగ్రీ హాస్టల్స్‌లోనూ విద్యార్థులు చదువుతున్నారు. ప్రయివేట్‌లోనూ స్కూల్స్, కళాశాలల్లో హాస్టల్స్‌లో ఉంటూ చదువుతున్నారు. వీరంతా కూడా సొంత గ్రామాలకు దూరంగా ఉంటున్నారు. హాస్టళ్ల, గురుక ులాల్లోంచి విద్యార్థులను బయటికి పంపే పరిస్థితి లేదు. దసరా సెలవుల్లో తప్ప విద్యార్థులు ఈకేవైసీ చేయించ ుకోవడం కష్టంగా ఉందని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ జిల్లా వ్యాప్తంగా లక్షలాది మంది హాస్టల్స్‌లో చదువుతున్నారు. వీరంతా కూడా పేద విద్యార్థులు కావడంతో రేషన్‌కార్డుల్లో వారి పేర్లు నమోదై ఉన్నారు. వీరిని ఇంటికి పంపేందుకు హాస్టల్స్ అధికారులు అంగీకరించడంలేదు. సొంతూరిలోనే కాకుండా ఎక్కడైనా రేషన్‌షాపుల్లో ఈకేవైసీ చేయించుకునే అవకాశమున్నా హాస్టల్స్ నుంచి బయటికి పంపుతున్న పరిస్థితిలేకపోవడంతో లక్షలాది మంది విద్యార్థుల పేర్లు ఉంటాయా..? తొలగిస్తారా..? అనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా జీవనోపాధి కోసం ముంబై, బెంగాల్, కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ వంటి ప్రాంతాలకు వలసెళ్లారు. వారంతా ఏడాది ఆరునెళ్లకోసారి మాత్రమే సొంతూళ్లకు వస్తారు. వారంతా ఈకైవైసీ చేయించుకోకపోతే పేర్లు తొలగిస్తారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

తొలగింపు తప్ప నమోదు పట్టదు

రేషన్‌కార్డుల్లో పేర్లు తొలగించేందుకు ఈకేవైసీ పెట్టిన ప్రభుత్వం కొత్తగా పేర్లు నమోదు చేసేందుకు మాత్రం ఏలాంటి అవకాశం ఇవ్వడంలేదు. చనిపోయిన వారి పేర్లు మాత్రమే తొలగించబడతాయని అధికారులు చెబుతున్నా ఈకేవైసీ చేయకపోతే బతికున్న వారి పేర్లు కూడా తొలగించనున్నారు. రేషన్ బియ్యం కోత పెట్టడంతో కోసమే ఈకేవైసీ పెట్టినట్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అభిప్రాయపడుతున్నారు. స్వరాష్ట్రం వచ్చాక రేషన్‌కార్డుల జారీ ఒకే సారి చేశారు. కొత్తగా పేర్లు చేర్చేందుకు మాత్రం ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదు. తొమ్మిదేళ్ల కాలంలోల క్షలాది మంది పిల్లలు పుట్టి పెద్దవుతున్నారు. వారి పేర్లను కార్డులో నమోదు చేసేందుకు ఏలాంటి ఆప్షన్ ఇవ్వక పోవడంతో లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. పిల్లల చదవులు, హాస్టల్స్ సీటు, స్కాలర్‌షిపులు, ఫీజురియంబ ర్స్‌మెంట్, వైద్యం కోసం రేషన్‌కార్డులో పేరుండాలి. కానీ..! కార్డుల్లో పేర్లను చేర్చడానికి ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు.

చెర్వుల ఆక్రమణ పట్టదా..!

- రోడ్ల నిర్మాణంలో నిర్లక్షం తగదు
- అటవీ శాఖ నిర్లక్షంపై మండిపడ్డ వైస్ చైర్మన్
- మహిళా బిల్లును బలపరుస్తూ ధన్యవాద తీర్మానం
- సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యేలు
- అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి: జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

'చెర్వులు, కుంటలు, వాగుల్ని ఆక్రమిస్తుంటే అధికా రులు చూస్తూ పట్టించుకోకపోవడం దారుణం. ఆక్రమణల్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలి. రియల్టర్లు వందలాది చెర్వుల్ని మాయం చేస్తున్నారు. రాయిని చెర్వు ఎఫ్‌టీఎల్ పరిధిలో అటవీ శాఖ కట్టిన గోడ వల్ల మత్స్య కారులు జీవనోపాధిని కోల్పోతున్నారు. రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్లు, కల్వర్టులు, వంతెనల నిర్మాణ పనుల్లో కాంట్రా క్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా పనులు టెండర్ దశలో పెండింగ్‌లో ఉంటున్నాయి. ఆర్ అండ్ బీ అధికారుల పర్యవేక్షణ లోపంతో అత్యధిక పనులు పెండింగ్‌లో ఉన్నాయి. నిర్మాణ పనుల్ని వేగంగా పూర్తి చేయాలి. సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన పేదలకు దక్కేలా చూడాలి' అంటూ పలువురు జెడ్పీటీసీలు, ఎంపీ పీలు, ఎమ్మెల్యేలు అధికారులకు చురకలంటించారు. శనివారం జెడ్పీ సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి అధ్యక్షతన జెడ్పీ సర్వసభ్య సమావేశం జరిగింది. డీఆర్‌డీఏ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, హౌసి ంగ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు, వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలపై చర్చించారు. మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు ఆమోదించడం పట్లల సమావేశం ధన్యవాదాలు తెలిపింది. అనంతరం వివిద శాఖలపై సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు.

చెర్వుల ఆక్రమణపై సభ్యుల ఆగ్రహం..

జిల్లా వ్యాప్తంగా చెర్వులు, కుంటలు, వాగులు ఆక్రమణకు గురవుతున్నాయని పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు అధికారుల దృష్టికి తెచ్చారు. జిన్నారం మండలం లోని రాయిని చెర్వులో అటవీ శాఖ కట్టిన గోడ వల్ల మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారని జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ అధికారుల దృష్టికి తెచ్చారు. మూడేళ్లుగా ఈ సమస్యపై జెడ్పీ, స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో చర్చిస్తున్నా పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటన్నారు. చెర్వు నడిమధ్యన ఎఫ్‌టీఎల్ పరిధిలో గోడ ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. డీఎఫ్ఓ సమాదానం చెబుతూ హెచ్ఎండీఏకు నివేదించ ామని అక్కడి అధికారులు స్పందించడంలేదన్నారు. అటవీ భూమిలో మూడేళ్ల క్రితం బైడ్లింగ్ పెన్సింగ్ వేశారని తెలి పారు. చెరువు పరిధిలో పట్టా భూమి ఉంటే అక్కడ ఇళ్ల నిర్మాణం చేయనిస్తారా అని నిలదీశారు. సమావేశంలో చర్చకు పెడితే డీఎఫ్ఓల సంఘం నాయకులు ఫోన్‌చేసి బెదిరించడం ఏమిటని నిలదీశారు. గోడ కూల్చేందుకు ఎమ్మెల్యే సమక్షంలో రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్ అధికారులు క్షేత్ర పరిశీలిన చేసి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోవడంలేదని జెడ్పీటీసీ నిలదీశారు. గోడకూలగొట్టాలని లేదంటే డీఎఫ్ఓ వెళ్లిపోవాలంటూ డిమాండ్ చేశారు. లేదంటే తానే జెడ్పీకి రాకుండా వెళ్లిపోతానని హెచ్చరించారు. కొద్దిసేపు ప్రభాకర్, డీఎఫ్ఓ మధ్య వాడివేడి చర్చ సాగింది. దీంతో జెడ్పీ చైర్‌ప ర్సన్ మంజుశ్రీ జోక్యం చేసుకుని సర్దిచెప్పారు. కలెక్టర్ సమక్ షంలో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ సింగూరు కాల్వల తవ్వకంతో నాణ్యత పాటించలేదన్నారు. వంద కోట్ల పనుల్లో సగం అవినీతి జరిగిందని, అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ప్రతి సారీ కాల్వలు తెగిపోతున్నాయని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. నల్లవాగు పనులు చేయడంలో నిర్లక్షం ఎందకని కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహ్మారెడ్డి ప్రశ్నించారు. రూ.24 కోట్ల పనుల్ని నాలుగేళ్లైనా చేయలేదన్నారు. ఆరు కోట్ల పనులు చేసి వెళ్లిపోయిన వ్యక్తికే మళ్లీ పనులు ఎందుకి చ్చారని నిలదీశారు. వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతంలో దోభినాల ఆనగుట్టల ఫీడర్ చానల్, కోహీర్ మండలంలో ట్రైబల్‌చెర్వు 50 శాతం ఆక్రమణ జరిగిందన ్నారు. ఖాజిపల్లి విశాఖవాణి కాలనీ వాళ్లు నాలాను డైవర్షన్ చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందలవుతున్నాయని జిన్నా రం ఎంపీపీ చెప్పారు. గుమ్మడిదల చెర్వు తెగిపోతుంటే గ్రామస్తులు రూ.15 లక్షలు పెట్టి కట్టపోశారని, వాటిని ఇరిగేషన్ వాళ్లు చెల్లించాలని జెడ్పీటీసీ కోరారు. కొండాపూర్ మండలంలో చెర్వు పనుల కోసం 2015లో అగ్రిమెంగ్ అయినా ఇప్పటికీ పనులు చేయడంలేదని ఎంపీపీ మనోప ాల్‌రెడ్డి అన్నారు. ఇంత నిర్లక్షం ఎందకని ప్రశ్నించారు.

రోడ్ల నిర్మాణం నిర్లక్షం తగదు..

జిల్లాలో మంజూరైన రోడ్ల నిర్మాణ పనుల్లో తీవ్రమైన నిర్లక్షం కొనసాగుతుందని పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఆర్ అండ్ బీ అధికారుల పర్యవేక్షణ సరిగ్గాలేదన్నారు. నారా యణఖేడ్ నియోజకవర్గంలో అధికారులు ఎక్కడ పనిచ ేస్తున్నారని కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహ్మారెడ్డి ప్రశ్నించారు. జహీరాబాద్‌లో రోడ్డు కోసం ఈద్గా భూమి ఇస్తే ఇప్పటికీ పరిహారం ఇవ్వలేదని కార్పొరేషన్ చైర్మన్ తన్వీర్ అడిగారు.



అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పందిస్తూ వెంటనే సమావేశం పెట్టి పరిహారం ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ రాజ్‌లో పనులు జరుగుతున్నా ఆర్ అండ్ బీలోనే ఎక్కువ పెండింగ్‌లో ఉంటున్నాయన్నారు. కొండా పూర్‌లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పనుల్ని సదరు కాంట్రాక్టర్ వదిలేసి వెళ్లాడని అన్నారు. వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఈఈ రాంబాబు మాట్లాడుతూ జిల్లా లో చేపట్టిన 110 పనుల్లో కొన్ని ప్రగతిలో ఉన్నాయని ఇంకొ న్ని ప్రారంభించాల్సి ఉందన్నారు. డిసెంబర్ వరకు ఎక్కువ పనులు పూర్తవుతాయన్నారు. చైర్మన్ నరోత్తం మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలో 14 రోడ్ల పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే పూర్తి చేయాలన్నారు.

కార్పొరేషన్లపై మొక్కుబడి చర్చ..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ఇస్తున్న దళిత, బీసీ, మైనార్టీ బంధు లబ్దిదారుల ఎంపిక చేసినట్లు అధికారులు నివేదిక చదివారు. దీంతో సభ్యులు ఏలాంటి ప్రశ్నలు అడకుండానే చర్చను ముగించారు. అదే విధంగా పించన్ల మంజూరు, గృహలక్ష్మీ ఇళ్ల మంజూరు, ఫామాయిల్ తోటల పెంపకం గురించి అధికారులు రిపోర్టు చదివారు. సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు చంటి క్రాంతికిరణ్, కార్పొరేషన్ చైర్మెన్లు నరోత్తం, తన్వీర్, కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం చైర్మన్లను ఘనంగా సన్మానించారు.

ఐసీడీఎస్ మంత్రి తప్పుడు ప్రచారం మానుకోవాలి







నవతెలంగాణ-పటాన్‌చెరు, మెదక్, తొగుట

ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ ఈనెల 22న మాట్లాడిన వాక్యలను త్రీవంగా ఖండిస్తున్నామని.. ఇప్ప టికైనా తప్పుడు ప్రచారం మానుకోవాలి.. లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య, మెదక్ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. శనివారం పటాన్‌చెరు శ్రామిక భవన్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా.. అన్నీ పరిష్కారం చేశామని ఐసిడిఎస్ మంత్రి మాట్లాడటం అత్యంత దుర్మార్గమన్నారు. మంత్రే ఆగస్ట్ 18న చర్చలు జరి పారని, నిర్దిష్టంగా కొన్నింటి పైన హామీలు ఇచ్చారని, అదే మంత్రి ఆగస్ట్ 25న ఇచ్చిన హామీలకు భిన్నంగా, మోసం చేస్తూ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సగానికి తగ్గించి ప్రకటన చేయటం దారుణమన్నారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని కప్పి పుచ్చి, అంగన్వాడీ ఉద్యోగులు న్యాయంగా చేస్తున్న సమ్మె పైన దాడి చేయడం అత్యంత హేమమైన చర్య అన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని అడు గుతుంటే, ఈ అంశాన్ని పక్కన బెట్టి కేంద్రం చుట్టూ తిప్పా లని చూడటం సరైంది కాదన్నారు. కేంద్రానికి సంబంధం లేకుండా అనేక రాష్ట్రాలు, అనేక సౌకర్యాలను అంగన్వాడీ ఉద్యోగులకు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. అలాగే ఇక్కడ కూడా సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీ ఉద్యోగులు అడగటం తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇత రాష్ట్రా ల గురించి మాట్లాడే ముందు మంత్రి తమిళనాడు, పాండ ిచ్చేరి రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.4 లక్షలు రిట ైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తున్న అస్సాం గురించి,3 లక్షలు రిట ైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తున్న పశ్చిమ బెంగాల్ గురించి ఎందుకు దాచిపెడుతున్నారో చెప్పాలన్నారు, వెల్ఫేర్ బోర్డ్ తో పాటు పెన్షన్ ఇస్తున్న కేరళ గురించి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇస్తున్న కర్ణాటక గురించి ఎందుకు మాట్లాడటం లేదని అడుగుతున్నా మన్నారు. అనేక రాష్ట్రాల్లో ఇస్తున్న వేత నాలను కూడా ఉన్నది ఉన్నట్టు కాకుండా తక్కువ చేసి చూప ిస్తూ పచ్చి అబద్ధాలు ఆడటం దారుణమన్నారు. కేంద్రం 2018లో వేతనాలు పెంచితే ఈ అంశాన్ని కూడా పరిగన లోకి తీసుకోకుండా పైగా ఏమీ పెంచలేదని అబద్ధమాడటం మంత్రి హెూదాలో ఉన్నవారికి సరికాదన్నారు. పే స్కేల్ లేకుండా బేసిక్ వేతనం నిర్ణయం చేయకుండా పీఆర్సీలో కలిపితే అంగన్వాడీలకు న్యాయం ఎలా జరిగిందో మంత్రి చెప్పాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం రూ.4,500 లు ఇస్తున్నదని.. తెలంగాణకు ముందు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలు రూ.1200 చెల్లించాయని.. ఇవి మినహా యిస్తే తెలంగాణ ప్రభుత్వం ఇచ్చేది కేవలం రూ.7,950 మాత్రమేనన్నారు. దీనిని మరుగున పరిచి మొత్తం మేమే ఇస్తున్నామని చెప్పటం సిగ్గుచేటన్నారు. ధనిక రాష్ట్రమని చెప్తున్న ప్రభుత్వం వెనక పడ్డ రాష్ట్రాల వేతనాలతో పోల్చ కూడదన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేసిన తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలతో పోల్చుకోవాలని డిమా ండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగ ులు చేస్తున్న పోరాటం పట్ల తన వ్యతిరేక వైఖరిని, అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని, సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరులో సీఐటీయూ జిల్లా కోశా ధికారి నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, మెదక ్‌లో అన్నపూర్ణ, విజయలక్ష్మి, అనురాధ, నవీన, సుమలత, రాజ్యలక్ష్మి, లతీఫ్ ఉన్నిసా, స్వరూప, భారతి పాల్గొన్నారు.



సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

అంగన్వాడీలు చేస్తున్న సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ ఆరోపించారు. అంగ న్వాడీల సమ్మెకు శనివారం వారు సంఘీభావం ప్రకటిస్తూ మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి పౌరుడు పౌరురాలు తమ హక్కుల కోసం పోరాడే అది కారం ఉందన్నారు. అలాగే ఆర్టికల్ 19(1) బి ప్రతి కార్మికుడు, ఉద్యోగి ట్రేడ్ యూనియన్ పెట్టుకుని పోరాడే అధికారం రాజ్యాంగ ంలోనే పొందు పరిచారని.. అలాంటిది సమ్మెకు ముందే చట్టబద్ధంగా నోటీస్ ఇచ్చి సమ్మెలోకి వెళ్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం బెదిరింపులకు గురి చేయ డం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి అంగ న్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికు మార్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు కళావతి, లక్ష్మి, అరుణ, అంజమ్మ, మంజుల, రాజవ్వ, సరళ,కమల తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
2
ఆదివారం | 24 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

అంగన్వాడీలో సామూహిక శ్రీమంతాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు అంగన్వాడీ కేంద్రంలో శనివారం సూపర్వైజర్ కవిత ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్చెరువు సీడీపీఓ చంద్రకళ, సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. ముఖ్యంగా బిడ్డకు మొదటి గంటలో పట్టే ముర్రుపాలు మొట్టమొదటి టీకాగా పనిచేస్తుందన్నారు. అలాగే ఆరు నెలల లోపు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. తల్లిపాలతో పాటు అదనపాహారం ఇస్తూ రెండేండ్ల వరకు తల్లిపాలను కొనసాగించా లన్నారు. గర్భిణీ స్త్రీలకు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, మూడేండ్లు దాటిన చిన్నపిల్లలకు సర్పంచ్ అభిశెట్టి రాజశేఖర్ మండలాల్లో పనిచేస్తున్న సూపర్వైజర్లతో అంగన్వాడీ టీచర్స్ కలిసి అక్షరాభ్యాసం అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, గర్భిణీ స్త్రీలు బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మినీ స్టేడియం మంజూరు చేయండి



నవతెలంగాణ-ఝరాసంగం

ఝరాసంగం మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనేకమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. అందువల్ల విద్యను మరింత బలోపేతం చేసే విధంగా మండల కేంద్రానికి మరో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను మంజూరు చేయడంతో పాటు, విద్యార్థుల సౌకర్యార్థం మినీ స్టేడియం కూడా ఏర్పాటు చేయాలని జెడ్పీటీసీ వీనిల పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి జెడ్పీ సమావేశ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలోని ఏల్గోయి గ్రామ శివారులో గల మామిడి వాగు పై వంతెన నిర్మించాలని, అదేవిధంగా బొప్పన్ పల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన దారిలో వంతెనను నిర్మించాలని కోరారు. అంతేకాకుండా అధిక వర్షాలకు రైతులు పండించిన పంటలు దెబ్బతిన్నాయని తక్షణమే ప్రాథమిక సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించాలన్నారు.



తన్వీర్‌ను సన్మానించిన జెడ్పీ చైర్‌పర్సన్

నవతెలంగాణ-జహీరాబాద్

టీఎస్ఐడీసీ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం జడ్పీ సమావేశానికి మొదటిసారి హాజరైన మహమ్మద్ తన్వీర్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజు శ్రీరెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమవేశ మందిరానికి వచ్చిన అయన్ను.. శాలువా పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ శరత్‌తో పాటు జిల్లాలోని శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు .



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని జాడిమల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యాకర్తలు శనివారం జహీరాబాద్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. మాజీ ఆత్మ చైర్మెన్ విజయకుమార్, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఉప సర్పంచ్ జ్యోతి రాజు, రాజు, దేవ దాస్, రంగాప్ప, ప్రశాంత్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీకాంత్, విద్యాసాగర్, భీమ్‌రావు, మోగులప్ప, శ్రీనివాస్, శాంసన్, అనిల్ తదితరులు గులాబీ పార్టీ లో చేరారు.



పేదలకు ఆయుష్మాన్ హెల్త్ కార్డు ఓ వరం

నవతెలంగాణ-గుమ్మడిదల

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భవ పథకం పేదలకు వరమని మైత్రి ఫౌండేషన్ చైర్మెన్ రాష్ట్ర యువజన సంఘాల కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మైత్రి ఫౌండేషన్ కార్యాలయంలో శనివారం ఆయుష్మాన్ భవ క్యాంపు ఏర్పాటు చేసి సుమారు 100 మందికి పైగా సభ్యుల వివరాలను నమోదు చేసి వారికి ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని నిరుపేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఆయుష్మాన్ భవ అని కొనియాడారు. ఈ పథకంలో నమోదు చేసుకున్న సభ్యులకు ఐదు లక్షల ఉచిత ఆరోగ్య భీమా లభిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉదయ్‌సాగర్, శ్రీకాంత్, వెంకటేష్, నవీన్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వీపర్లకు, మధ్యాహ్న భోజన కార్మికులకు 6 నెలల పెండింగ్ జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని స్వీపర్‌లు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించి.. అడిషనల్ కలెక్టర్ మాధురికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొయిని ప్రసాద్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలన్నారు. మూడు వేలు పెంచుతున్నామని సీఎం 2022లో అసెంబ్లీలో చెప్పారని.. ఇప్పటివరకు ఎందుకు అమలు చేయడం లేదని ప్రజల సమాధానం చెప్పాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రోజుకు రూ.33 ఇస్తూ.. అది కూడా ఆరు నెలలకు ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు కోడిగుడ్ల బిల్లు వెంటనే చెల్లించాలన్నారు. వంట సరుకులు అందిస్తామని ప్రభుత్వం టెండర్లు ప్రకటించిందని వంట సరుకులతో పాటు గ్యాస్ సిలిండర్లు వంట పాత్రలు కోడిగుడ్లను వెంటనే అందజేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులకు, స్వీపర్లకు ఆరు నెలల పెండింగ్ జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులందరికీ నెలకు 26వేల జీతాన్ని ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈనెల 20వ నుండి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు స్వీపర్ల నిరవధిక సమ్మె చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఏఐటీయుసీ జిల్లా సహాయ కార్యదర్శి బి.లక్ష్మి కృష్ణవేణి, సునీత, సైదమ్మ , గాలయ్య, తిరుపతి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలి



నవతెలంగాణ-సదాశివపేట

దళిత కుటుంబాలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అన్ని దళిత కుటుంబాలకు వర్తింపజేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సదాశివపేట మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో శనివారం సర్వే నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం దళితులకు 101 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చే 342 జీవో ఉన్న పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. దీంతో దళిత లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దళితులకు 101యూనిట్ల ఉచిత విద్యుత్ వర్తిస్తుందని అవగాహన కల్పించాలన్నారు. ఢిల్లీలో 300 యూనిట్లు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల్లో 200 యూనిట్ల వరకు దళితులకు ఉచిత విద్యుత్ అమలులో ఉన్నదని.. తెలంగాణలో కూడా 300 యూనిట్ల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది అమలయ్యేంతవరకు పోరాడుతా మన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షులు టీ.మల్లేశం, మండల కార్యదర్శి మహేష్, గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలి

- విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 'ఫీజు దీక్ష'లు ప్రారంభం






నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 5,177 కోట్ల స్కాలర్‌షిప్స్, రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నుంచి 'ఫీజు దీక్ష'లు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని నటరాజ్ థియేటర్ వద్ద మాజీ ఎస్ఎంఐ జిల్లా అధ్యక్షులు మాణిక్యం, రేవంత్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాల్రాజ్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు కృష్ణ దీక్షలో కూర్చున్న విద్యార్థులకు పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. గత ఐదేండ్లుగా స్కాలర్‌షిప్స్, ఫీజురియంబర్స్మెంట్ రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న రూ.5177 కోట్లు స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్స్ రాక జూనియర్, డిగ్రీ ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు.. లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేక, బిల్డింగ్ రెంట్ కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్ మీద సుమారు 15 లక్షల మంది విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారన్నారు. ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ చదివే విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారన్నారు. హైకోర్టు కూడా విద్యార్థులకు మూడు దఫాలుగా ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలని చెప్పినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదన్నారు. హాస్టల్ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో చాలీచాలని వసతులతో.. ఉడికి ఉడకని అన్నంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నా రన్నారు. గురుకులాల్లో ఎక్కడ మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల విద్యార్థులను ఐక్యం చేసి రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఐ జిల్లా సహాయ కార్యదర్శి వాణి, నాయకులు శ్రీను, రజినీ కాంత్, స్వప్న, మంజుల, ప్రియా, వైశాలి, శిరీష, శోభ, షాహిని విద్యార్థులు పాల్గొన్నారు.

జోగిపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, నాయకులకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలన్నింటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువకులు కీలకంగా వ్యవహరించారని, తెలంగాణ వచ్చిన తర్వాత వారి బతుకులు ఆగం అయ్యాయన్నారు. విద్యార్థులకు సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. గత 5 ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ. 5,177 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్ పెంచాలన్నారు. సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. కాగా స్కాలర్‌షిప్‌తో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ చదువుతున్న విద్యార్థులకు ఫీజు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేని యెడల భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్షులు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సంతోష్, సహాయ కార్యదర్శి అక్షయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నాయకులు యశ్వంత్, అరుణ్, మధు, రాము, గోపాల్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న రూ.5,117 కోట్ల స్కాలర్‌షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని యెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. కాగా వారి దీక్షకు ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కొటారి నర్సింలు మద్దతు తెలిపి.. దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు శ్రీనివాస్, శ్రీరామ్, పవన్, ప్రశాంత్, చంద్రకాంత్ పావని, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక తహసీల్దార్ ఆఫీస్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏరియా కార్యదర్శి రాజేష్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.5177 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పును వెంటనే విడుదల చేయా లన్నారు. స్కాలర్‌షిప్ రాకపోవడంతో.. విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభు త్వం స్పంది ంచి.. విద్యారంగా సమస్యలను పరిష్క రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏరియా నాయకులు చంద్రవర్ధన్, మల్లేష్, హరీష్, అత్తిక్, దుర్గాప్రసాద్, విష్ణువర్ధన్, పృధ్వీరాజ్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాథుల విగ్రహాలను దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-అమీన్‌పూర్

వినాయక నవరాత్రులు పురస్కరించుకొని అమీన్పూర్ మండలం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం పటేల్‌గూడ గ్రామ పరిధిలోని బీఎస్ఆర్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచినీటి నల్ల కనెక్షన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యానికి అనుగుణంగా మిషన్ భగీరథ ద్వారా నూతన కాలనీలలో శరవేగంగా మంచినీటి నల్ల కనెక్షన్లు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మెన్ నరసింహా గౌడ్, పటేల్‌గూడా సర్పంచ్ నీతీశా శ్రీకాంత్, దయరా సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

విశాఖవాణి కుంట ఆక్రమణలపై జెడ్పీ సమావేశంలో ప్రస్తావన



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని కాజిపల్లి గ్రామంలోని విశాఖవాణి కుంటలో రియల్ ఎస్టేట్ సంస్థ అక్రమంగా నాలాను నిర్మించారని.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం జరిగిన జడ్పీ సర్వసభ సమావేశంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్ సమస్యను లేవనెత్తారు. ఇంత జరుగుతున్నా.. ఇరిగేషన్ అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. చర్యలు తీసుకోవాలని సమావేశంలో అధికార యంత్రం దృష్టికి తీసుకెళ్లారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని మున్సిపాల్టీలకు, గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేయడం శుభ పరిణామమైనప్పటికీ మండల పరిషత్‌కు నిధుల కేటాయింపు సంగతి ఏమిటంటూ సభలో ఎంపీపీ ప్రశ్నించారు. ఒక దశలో మండల పరిషత్ అసలు రాష్ట్రంలో ఉందా లేదా అంటూ అసహనం వ్యక్తం చేశారు. గర్భిణీ స్త్రీలకు సంబంధించి ప్రసవం తర్వాత ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం అందించే రూ.13 వేల సాయానికి సంబంధించి జిన్నారం మండలంలో 70 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు అందలేదని సభ దృష్టికి తెచ్చారు. జిన్నారం మండలంలోనే 300 మందికి పైగా పెన్షన్ బాధితుల సమస్య, కొత్త రేషన్ కార్డుల అంశం లాంటి సమస్యలను జిన్నారం మండల పరిషత్ ఎంపీపీ రవీందర్ గౌడ్ సంగారెడ్డి జడ్పీ సమావేశంలో లేవనెత్తారు.

జహీరాబాద్‌లో మాజీ మంత్రి చంద్రశేఖర్ సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గచీఫ్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ జహీరాబాద్‌లో శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ ప్రభుత్వం అట్టడుగు వర్గాల వారిని అణగదొక్కుతూ.. బీజేపీ కనుసనల్లో పనిచేస్తున్నదని ఆరోపించారు. అంగన్వాడి టీచర్లు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ధీటుగా చిన్న పిల్లలకు విద్యను అందించడంతో పాటు.. వారి ఆలనాపాలనా చూస్తున్నారన్నారు. అలాంటి వారికి కనీస వేతనం ఇవ్వక పోవడం సరికాదన్నారు. అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తుంటే.. సీఎం కేసీఆర్‌కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు నరసింహారెడ్డి పట్టణాధ్యక్షులు నర్సింలు, నాయకులు భాస్కర్ యాదవ్, శుక్లవర్ధన్ రెడ్డి, రాములు యాదవ్, నర్సింలు, నాగరాజు, నారాయణ పాల్గొన్నారు

మెథడిస్ట్ చర్చిలో..

జహీరాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చి ప్రత్యేక ప్రార్థనలో చంద్రశేఖర్, ఆయన సతీమణి ప్రమీలతో కలిసి పాల్గొన్నారు. తాను పుట్టిన ఈ ప్రాంతం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తన గెలుపునకు సహకరించా లని కోరారు.

విఘ్నేశ్వరుడి వద్ద...

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల విఘ్నేశ్వరుడి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కమిటీ సభ్యులతో సన్మానం పొందారు. అనంతరం పట్టణంలోని వివిధ విఘ్నేశ్వరుల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, రామలింగారెడ్డి, అనంత నవీన్ కుమార్, నర్సింలు, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్ల పథకం అవినీతిమయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం పూర్తిగా అవినీతి మయంగా మారిందని సీపీఐ(ఎం) పార్టీ పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాయిని నర్సింహారెడ్డి ఆరోపించారు. పార్టీ అధ్వర్యంలో స్థానిక మండల కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజక వర్గంలో నిజమైన పేదలకు కాకుండా కొంత మంది అనర్హులకు ఇళ్లు మంజూరు చేశారని విమర్శించారు. నియోజకవర్గంలోని పరిశ్రమల్లో వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు, భవన్ నిర్మాణ కార్మికులు, ఇండ్లల్లో పని చేసే వాళ్ళు, ఆటో డ్రైవర్లు, మట్టి పని వాళ్ళు, ట్రాక్టర్ డ్రైవర్లు ఇలా వేలాదిమంది పేదలు గత అనేక ఏండ్లుగా నివాసం ఉంటున్నారన్నారు. వీరికి కాకుండ తెల్ల రేషన్ కార్డు లేని వారికి, స్థానికంగా నివాసం లేని వారికి రాజకీయ నాయకుల అండదండలు ఉన్న వారికి ఇళ్లు మంజూరు చేశారని విమర్శించారు. అనర్హులను తొలగించాలని, అరుహులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ అధ్వ ర్యంలో ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జయకుమార్, ఆంజనేయులు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని నల్తురు గ్రామానికి చెందిన కావలి పెంటమ్మ మృతి చెందింది. కాగా ఆమె అంత్యక్రియల కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తనయుడు గుడెం విక్రమ్‌రెడ్డి రూ.10000 రూపాయలు, స్థానిక సర్పంచ్ జనార్ధన్ రూ.5000 ఆర్థిక సాయంగా అందించారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని కాసాల గ్రామ రైతు వేదికలో జిల్లా మత్సకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గున్నాల నర్సింలు ఆధ్వర్యంలో శనివారం రెడ్డి ఖానాపూర్, హత్నూర, వడ్డేపల్లి, తదితర గ్రామాలకు చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మత్సకారుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స శాఖ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీశైలం, వివిధ గ్రామాల మత్స సహకార సంఘం అధ్యక్షులు సభ్యులు తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల 40 ఏండ్ల కష్టాన్ని గుర్తించండి





నవతెలంగాణ-జోగిపేట

ఐసీడీఎస్‌లో 40 ఏండ్లుగా సేవలందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల కష్టాన్ని సీఎం కేసీఆర్, మంత్రులు గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మెలో భాగంగా 13వ రోజైన శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 18న సీఎం, మంత్రులు, కమిషనర్ చర్చలు జరిపి న్యాయం చేస్తామని చెప్పి యూనియన్లను సంప్రదించకుండానే ఆరోకోరాగా ప్రకటనలు చేసి ఉద్యోగులను మోసం చేశారన్నారు. కాగా అంగన్వాడీ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2లక్షలు, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలన్నారు.సమ్మెపై జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిపి, ఎల్లుండి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ఉద్యోగులపై ప్రభుత్వ బెదిరింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్, అంగన్వాడి ఉద్యోగులు ఇందిర, శేకమ్మ,అరుణ, శోభారాణి, సుమిత్ర, సావిత్రి, పార్వతమ్మ, హిమబిందు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం జరిగిన రిలే నిరాహార దీక్షలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులను చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. వారిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000, పెన్షన్ ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత 13రోజుల నుంచి అంగన్వాడి ఉద్యోగులు నిరవధిక సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే వారి సమ్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు రజిత, లక్ష్మి, అనిత, శారద, సంతోష, వినోద, భూలక్ష్మి, రజిత, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం అసత్యపు అబద్ధపు ప్రచారాన్ని చేయడాన్ని సీఐటీయూ తీవ్రంగా ఖండిస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యను పరిష్కరించకుండా అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిగురిచేస్తూ వారి పట్ల అబద్ధపు అసత్యపు ప్రచారం చేస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక వేతనాలు ఇస్తున్నామని.. ఏ రాష్ట్రంలో కూడా పర్మనెంట్ చేయలేదని కావాలనే కొంతమంది రెచ్చగొట్టి సమ్మె నిర్వహిస్తున్నారని ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమన్నారు. తమిళనాడు, పాండచ్చేరి రాష్ట్రంలో రూ.20వేల పైచిలుకు వేతనం ఇస్తున్న విషయం ఈ ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు సంగీత, లక్ష్మి, ఇందిరా, విజయ లక్ష్మి, మహేశ్వరి, ప్రియాంక, సంగీత పాల్గొన్నారు.

జహీరాబాద్ : గత 13రోజులుగా అంగన్వాడీలు సమ్మె నిర్వహిస్తుంటే.. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు సమాచారంతో తప్పుడు వాదనలు చేస్తూ సమ్మెను నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. కాగా అంగన్వాడీల సమ్మెకు శనివారం మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సవబితా, షాహీదా బేగం, వసీమ,సుశీలమ్మ కాంగ్రెస్, టీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లి : సమ్మెలో భాగంగా అంగన్వాడి యూనియన్ మండల నాయకులు నాగరాణి, లక్ష్మి, మీనాక్షిలు మాట్లాడుతూ.. గత 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా సమ్మెలో ఉన్న అంగన్వాడీ యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి.. తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, ఆయా గ్రామల టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.





నారాయణఖేడ్‌రూరల్ : 13వ రోజు చేపట్టిన అంగన్వాడీల సమ్మెలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్య సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, గ్యాస్ ధరలు, కూరగాయల ధరలు పెరిగాయని ఇప్పుడు ఇచ్చే జీతం సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొతారి నర్సింలు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి పూలమ్మ విద్యవతి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, , స్వరూప, లక్ష్మి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లి రాకతో కాంగ్రెస్‌లో కొత్త జోష్



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచెడ్ మండల సీనియర్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి శనివారం మైనంపల్లి హనుమంతరావును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్‌లో కొత్త జోష్ కనిపిస్తుందన్నారు. మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరడం కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెరిగిందని కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో సునితాలక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కొల్చారం

మండల కేంద్రం కొల్చారంలో ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక పూజలో భాగంగా శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునితాలక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే వినాయకుడు ప్రతి పౌరునిలోపల ఉన్న ఆటంకాలను తోలగించి శుభం జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం చేపడుతున్న ప్రతి పని విజయవంతం కావాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేఘాల సంతోష్, సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్, పాండరి వెంకటేశం, వడ్ల ప్రభాకర్, మనోహర్, యాదగిరి, ఛత్రపతి శివాజి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మేరీ దేశ్ మేరీ మట్టి సేకరణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందిగామ గ్రామంలో శనివారం మేరీ దేశ్ మేరీ మట్టి కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నుంచి మట్టిని సేకరించారు. సేకరించిన మట్టిని ఢిల్లీలోని అమరవీరుల స్థూపాన్ని నిర్మించుటకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లద్ద ప్రీతి, ఎంపీటీసీ సురేష్, గ్రామ కార్యదర్శి మహమ్మద్ అరీఫ్ హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ కోఆర్డినేటర్లు, ఆకుల రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు చేసిన సునీతా రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి కళ్యాణి, ఆనంద్ కుమార్ దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం భక్తులు ప్రజలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భోగ చంద్రశేఖర్, సూరారం నరసింహులు, సత్యం గౌడ్, కౌన్సిలర్ రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కర్రోల్ల హన్మంత్



నవతెలంగాణ-చిలిపిచేడ్

చిలిపిచేడ్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా కర్రోల్ల హన్మం త్‌ను నియమిస్తూ శనివారం నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దిగంబర్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు. అనంతరం కర్రోళ్ల హన్మంతు మాట్లాడుతూ మండల ముదిరాజులకు ఏ చిన్న అవసరం ఉన్నా ముందుండి నడుస్తానని ముదిరాజ్ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తనను మండలాధ్యక్షుడిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొమ్మక్కపెట సొసైటి డైరెక్టర్ గంగాధర్, ప్రభాకర్,వేణు, చందు,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నర్సాపూర్ మండలానికి ప్రభుత్వం నుంచి మంజూరైన 31 కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ, కళ్యాణ లక్ష్మి పథకం ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దీనివలన ఎంతోమంది పేదింటి ఆడపడుచుల వివాహాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, నాయకులు, అభిబ్ ఖాన్, శివకుమార్, ఆంజనేయులు గౌడ్, నాగేష్ ,దావూద్ తదితరులు పాల్గొన్నారు.

బక్కి వెంకటయ్యను సన్మానించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్యను నియమించినందుకు సీఎం కేసీఆర్‌కు, అందుకు సహకరించిన జిల్లా మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు నార్సింగి జెడ్పీటీసీ బానాపరం కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ నూతన చెర్మన్ బక్కి వెంకటయ్యను కలిసి సన్మానించారు.

శివాజీ విగ్రహ ప్రతిష్ట కోసం నిధులు సమకూరుస్తా



నవతెలంగాణ-వెల్దుర్తి

శివాజీ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ తూప్రాన్ స్నేహ సహకారంతో రక్తదాన శిబిరానిష్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివంపేట జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, వెల్దుర్తి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి స్థానిక సర్పంచి ఆముద భాగ్యలక్ష్మిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా మాట్లాడారు వెల్దుర్తి శివాజీ యూత్ శివాజీ విగ్రహాన్ని వెల్దుర్తి పట్టణంలో ఏర్పాటు చేసేందుకు సహకారం కావాలని అడిగిన వెంటనే స్పందించి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిధులను సమకూరుస్తానని సభాముఖంగా తెలియపరిచారు. ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు యువకులు సామాజిక సేవలో ముందుకు రావడం గ్రామాల్లో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లయితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని పరిశీలించారు. అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని సూచించారు. రక్తదాన శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేసినట్లు లైన్స్ క్లబ్ ఆఫ్ తూప్రాన్ స్నేహ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం డాక్టర్ వెంకటయ్య శివ గౌడ్కొం తమంది ఉన్నారు.

బాల వినాయక మంటపం వద్ద అన్నదానం



నవతెలంగాణ-టేక్మాల్

గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో బాల వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ మండపాల వద్ద అన్నదానం చేయడం పరిపాటేనని దాత సిరి వేణుగోపాల్ అన్నారు. నిత్యన్నదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి వినాయక నిమజ్జనంలో పాల్గొనాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, కంది బన్నయ్య, ధనుంజయ, పులి మల్లేశం, కృష్ణ కుమార్, లింగరాజ్, లు ఉన్నారు

ప్లాస్టిక్ నివారించి పర్యావరణం కాపాడుదాం

నవతెలంగాణ-నంగునూరు: ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకుందామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండలం మగ్దుంపూర్ గ్రామంలో మంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు ఉపాధి కూలీలకు జ్యూట్ బ్యాగులు, స్టీల్ క్యారేజ్ డబ్బా, స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ మయోజు పద్మ ఉప సర్పంచ్ రంజిత్ రెడ్డి, వార్డు సభ్యులు, మార్కెట్, సోసైటి మాజీ డైరెక్టర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలరాజు
- మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా కేంద్రంగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాలరాజు పేర్కొన్నారు. శనివారం మెదక్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ పసుపులేరు వాగు నుంచి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. ప్రభుత్వ ఇసుక అక్రమదారులపై సహకరిస్తున్న పోలీస్ రెవెన్యూ అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొంతకాలంగా అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా రాత్రి పగలు తేడా లేకుండా పండుగ సెలవు దినాల్లో విచ్చలవిడిగా కోట్ల విలువ చేసే ఇసుకను దొంగలిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని తెలిపారు. ఏ ఒక్క ట్రాక్టర్లపై కేసు నమోదు కాలేదని, ఎక్కడ ఇసుక బండ్లను పట్టుకున్న దాఖలు లేవన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారుల కను సైరల్లో జోరుగా ఇసుక దొంగ రెచ్చిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, ప్రభాకర్, మహేష్ కుమార్, నరేందర్, సురేష్, నాగరాజ్ తదితరులున్నారు.

ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన

- వ్యవసాయ అధికారి రాజశేఖర్



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామంలో శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు వ్యవసాయ అధికారి రాజశేఖర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభదాయకమైన పంట అని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుకు ఎకరానికి 57 మొక్కల చొప్పున 90 శాతం సబ్సిడీపైన రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు నిర్వాహన ఖర్చు నిమిత్తం ఎకరానికి 4200 రూ ప్రతి సంవత్సరానికి ఇవ్వడం జరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీ కూడా అందుబాటులో ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలను వేసుకోవచ్చన్నారు. దీనివలన రైతులకు లాభదాయకంగా ఉంటుందని ఆయన సూచించారు. పంట రుణమాఫీ పొందిన రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తీర్ణ అధికారి రజిత రైతుబంధు కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ వినోద్ కుమార్ రైతులు నర్సింలు పరుశరాములు, ఎల్లగౌడ్ అంజయ్య యాదగిరి పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ ఒక వరం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

ఆపదలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ ఎన్ జి ఓ స్ కాలనీకి చెందిన నమీరా బేగం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల చెక్కును సునీతా రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అనారోగ్యం, ప్రమాదాల బారిన పడి ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు, చంద్రశేఖర్, సత్యం గౌడ్, సూరారం నరసింహులు, సుధాకర్ రెడ్డి, బిక్షపతి గౌడ్, తదితరులు ఉన్నారు.

వినాయకుని పూజ నిర్వహించిన ఎంపీపీ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు ఏకదంతా వినాయకుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలన్నారు. ఈ సంవత్సరం మాదిరిగానే వచ్చే సంవత్సరం కూడా వర్షాలు సమృద్ధిగా కురువాలన్నారు. గ్రామంలో మహిళలు పూజా కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, రామాయంపేట సొసైటీ వైస్ చైర్మన్ సులోచన వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ విజయ్, కార్యకర్తలు ఎల్లారెడ్డి, సంతోష్ రెడ్డి, మాధవరెడ్డి, శంకర్ గౌడ్, మోహన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చంద్రారెడ్డి, రిటైర్డ్ టీచర్ వెంకటేశం, మండల మహిళా అధ్యక్షురాలు పరిపాటి అనిత, విజయ, వాణి, బాలమణి, మమత, మంజుల, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడ్డ వారికే టికెట్.. కార్యకర్తలు అధైర్యపడోద్దు



నవతెలంగాణ-మెదక్

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికే టికెట్ కేటాయిస్తారని, కార్యకర్తలు అధైర్యపడోద్దని సర్వేలన్ని తమకే అనుకూలంగా ఉన్నాయని డీసీసీ అధ్యక్షులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కార్యకర్తలెవరు అధైర్యపడవద్దని, 9 ఏండ్లుగా పార్టీ బలోపేతానికి యెనలేని కృషి చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అందరూ ఆశించిన నాయకులకే టికెట్ వస్తుందన్నారు. ఎవరు అభద్రత భావానికి గురి కావద్దని, అపోహలను నమ్మ వద్దని కోరారు. హవేలిఘనపూర్ మండలము బూరుగుపల్లి, గాజిరెడ్డిపల్లికి చెందిన సుమారు 100 మంది బీఆర్ఎస్, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరగా, కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు, మమిల్ల ఆంజనేయులు, పల్లె రాంచందర్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర రెడ్డి, మండలాల అధ్యక్షులు, శంకర్, శ్రీనివాస్, ఆంజనేయులు, గోవింద్ నాయక్, శంరెడ్డి, శంసుంధర్, శ్రీమాన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, అవారి శేకర్ ఇతరులు పాల్గొన్నారు.

నిజాంపేటలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

మండలాన్ని ఏర్పాటు చేసి దాదాపు 7 సంవత్సరాలు అవుతున్నప్పటికీ నిజాంపేట మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడంతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఓటర్ ఐడి కార్డు, ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ లింకు, ఏది చేయించాలన్న దుబ్బాక లేదా మెదక్ వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దుబ్బాక వెళ్లాలంటే 25 కిలోమీటర్లు, మెదక్ వెళ్లాలంటే 35 కిలోమీటర్లు, అక్కడకు వెళ్లిన తర్వాత సీరియల్ ప్రకారం లైన్‌లో నిలబడి లైన్ ఎప్పుడు వస్తదో ఏమో తెల్వని పరిస్థితిలో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మండల కేంద్రంలో వెంటనే ఆధార్ సెంటర్‌ను ఏర్పాటుచేసి మండల ప్రజల కష్టాలను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-మెదక్ టౌన్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా మెదక్ పట్టణంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం ప్లాస్టిక్ వాడకుండా ప్లాస్టిక్ వస్తువులు నిషేధించి స్టీలు వస్తువులు వాడాలని అధికారులు సూచించారు. పని ప్రదేశంలో పరిశుభ్రత కోసం కృషి చేస్తానని పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, జవాన్లు శీను, శ్యామ్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిడ్డ చావుకు తల్లే కారణం

నవతెలంగాణ-పాపన్నపేట: మానసిక పరిస్థితి సరిగా లేని తల్లి బిడ్డ చావుకు కారణ మైనట్లు పాపన్న పేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి కంది పల్లి చెరువులో మరణించిన నాగరాజు (18నెలలు)కు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. చీకోడ్ కు చెందిన వడ్డే లలితకు దుర్గ, కార్తీక్, నాగరాజు ముగ్గురు సంతానం. భర్త కిష్టయ్య కొంత కాలం క్రితం వదిలి పెట్టాడు. అప్పటి నుంచి లలిత మానసిక పరిస్థితి సరిగా లేదు. శుక్రవారం సాయంత్రం పిల్లలను తీసుకొని పాపన్నపేటకు వస్తు, మార్గం మధ్యలో కందిపల్లి చెరువు ఒడ్డున పడుకో బెట్టి వెళ్ళింది. నీటి ఒడ్డునే ఉన్న నాగరాజు ఏడుస్తూ నీటిలో పడి పోయాడు. గ్రామస్థులు వచ్చే వరకు చని పోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు

గ్రూపు -1 పరీక్ష రద్దు, టిఎస్పీఎస్సీ నిర్లక్ష్యానికి నిదర్శనం

- తక్షణమే కమీషన్‌ను ప్రక్షాళన చేయాలి
- ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కమిటీ డిమాండ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

రాష్ట్రంలో తెలంగాణ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు కావడానికి ప్రభుత్వం, టీఎస్పీఎస్సీ నిర్లక్షమే నిదర్శనమని, ఒక్కసారి పేపర్ లీకేజీ వల్లన ఈ రాష్ట్రంలో రెండవ సారీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి వచ్చిందనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ అన్నారు. నిర్వహించిన పరీక్షలో కూడా అదనంగా ఓఎంఆర్ షిట్స్ వచ్చాయని అభ్యర్థులు హైకోర్టుకు వెళ్ళారు. పేపర్ లీకేజీ తర్వాత కూడా ప్రభుత్వం, బోర్డు తగిన జాగ్రత్తలు తీసుకోలేదని విమర్శించారు. పరీక్షపై అనుమానాలు వ్యక్తం అయినా వాటి గురించి చైర్మన్ కూడా స్పష్టంగా ప్రకటించలేదన్నారు. కమీషన్ నిరుద్యోగులకు భరోసా కల్పించేలా పరీక్ష నిర్వహించలేదని మండిపడ్డారు. ఎంతోకాలం వెచ్చించి, కొచింగ్ సెంటర్లు, హస్టల్స్ లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వయస్సు రీత్యా కూడా ఇదే చివరి నోటిఫికేషన్ అని బాధపడుతున్నారన్నారు. ప్రభుత్వం ఈ పరీక్ష నిర్వహాణలో ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు. అందుకే ముమ్మాటికి ఇది ప్రభుత్వం నిర్లక్ష్యమేనని, తక్షణమే విశ్వాసం కోల్పోయిన బోర్డ్ చైర్మన్ జనార్దన్ రెడ్డిని భర్తరఫ్ చేయాలన్నారు. భవిష్యత్ నిర్వహించే పరీక్షలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. 30 లక్షల నిరుద్యోగులకు ప్రభుత్వం టీఎస్పీఎస్సీపై నమ్మకం కల్గించేలా బోర్డు ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. అభ్యర్థులు నష్టపోయిన సమయం, ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని లక్ష రుపాయాలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో విద్యార్థులు, నిరుద్యోగులు డిమాండ్ చేసినట్లుగా ప్రభుత్వం కమిషన్ మార్చి పరీక్షలు నిర్వహించి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చే అవకాశం ఉండేది కాదన్నారు. తెలంగాణ ఉద్యమ కాంక్ష అయినా నియామకాలు ప్రభుత్వం తక్షణమే పారదర్శకంగా జరపాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని అన్నారు.

జీవో 142ను రద్దు చేయాలి



నవతెలంగాణ-మెదక్

వైద్య ఆరోగ్య శాఖలోని జీవో 142 రద్దు చేయాలని టీఎన్జీవో మెడికల్ అండ్ హెల్త్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు గాండ్ల అనురాధ డిమాండ్ చేశారు. శనివారం డీఎంహెచ్ఓ డా. చందు నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు జీవో 142 గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. మానవ వనరుల హేతుబద్ధీకరణ అనేది జనాభా ప్రాతిపదికన ప్రజలకు మెరుగైన వైద్య, ఆరోగ్య సేవలు అందించడం కోసం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో అపారమైన అనుభవం ఉన్న, క్షేత్రస్థాయిలో పనిచేసిన వైద్య ఆరోగ్య రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుంచి క్షేత్రస్థాయి సమాచారాన్ని, సలహాలు సూచనలు తీసుకోకుండ తమ ఇష్టానుసారంగా జీవోను విడుదల చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే జీవో నెంబర్ 142ను రద్దు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా కార్యదర్శి మంజుల, సదానందం, లక్ష్మీ నర్సమ్మ, రాద, అమృత జిల్లాలోని సిహెచ్వోలు సంగయ్య, రమేష్, సిద్ధప్ప, యాదయ్య, మల్లికార్జున్ , సంపతి, మేరీ, గ్రేసీ, వినీల, కృష్ణవేణి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధితులకు నష్ట పరిహారం అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొల్చారం

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిని నష్టపోయిన బాధితులకు శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి పరిహారం అందజేశారు. మండల కేంద్రం కొల్చారంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యాక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బాధితులను ఉద్దేశించి మాట్లాడారు. మండలంలో ఇటీవల భారీ వర్షాలకు 26 ఇళ్లు దెబ్బతిన్నాయని అందుకు సంబంధించి ప్రభుత్వం ద్వారా రూ.83200 మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందులో ఒక్కోక్కరికి రూ.3200 చొప్పున నగదు రూపంలో ప్రభుత్వం తరపున అందజేశామని తెలిపారు. సంక్షేమ పథకాలలో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘాల సంతోష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, సర్పంచులు ఉమా రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణా గౌడ్, చలం యాదగిరి, సత్యనారాయణ, వడ్ల ప్రభాకర్, ఆత్మకమిటి డైరెక్టర్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

చదువుకున్న పాఠశాలకు డ్రం సెట్ బహుకరణ

- పూర్వ విద్యార్థి నల్లచెరువు రమేష్ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

జన్మనిచ్చిన తల్లిదండ్రులను పుట్టిన ఊరును చదువుకున్న పాఠశాలను ఎప్పటికీ మరువ వద్దనే సూక్తిని వెల్దుర్తి పట్టణానికి చెందిన నాళ్ల చెరువు రమేష్ గౌడ్ నిజం చేశాడు. మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్‌కు తన వంతు సహాయ సహకారంగా డ్రం సెట్టును బహుకరించారు. 1997-98 పదో తరగతి బ్యాచ్‌కి చెందిన నల్లచెరువు రమేష్ గౌడ చదువుకున్న పాఠశాలపై మమకారముతో డ్రం సెట్‌ను బహుకరించారు. 2023-24 వచ్చే పదో తరగతి వార్షిక ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి కింద రూ.15 వేలు, రెండో బహుమతి కింద రూ.10 వేలు, మూడో బహుమతి కింద రూ.5 వేలు, ప్రోత్సాహం ప్రధానం చేస్తానని వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా నాలాచెరువు రమేష్ గౌడ్ మాట్లాడారు. గతంలో తన తల్లిదండ్రులు పేదరికంలో ఉండి తనను చదివించారన్నారు. ఇంతగా ఎదగడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి భాగ్యలక్ష్మి పాఠశాల చైర్మన్ కర్రీ వెంకటేశం వార్డ్ మెంబర్ సాకారం శ్రీనివాస్ గౌడ్ గంగాధర్ ఉపాధ్యాయులు సాంబయ్య ఫిజికల్ డైరెక్టర్ ప్రతాప్ సింగ్ రాథోడ్ తో పాటు ఉపాధ్యాయుల బృందం ఉన్నారు.

మహిళ రిజర్వేషన్ బిల్లును స్వాగతిస్తున్నాం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును 33 శాతం ప్రవేశపెట్టి పార్లమెంటుతోపాటు రాజ్యసభలో ఆమోదించడం పట్ల తాము స్వాగతిస్తున్నానని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణంలో ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మహిళల కల 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదంతో సహకారమైందన్నారు. రిజర్వేషన్ బిల్లు ఆమొదంతో మహిళలకు ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు మరింత అవకాశం దక్కనుందని తెలిపారు. ఈ బిల్లులు 2029 ఎన్నికల్లో కాకుండా వచ్చే ఎన్నికల్లో అమలు పరిస్తే బాగుంటుందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును 33 శాతానికి ఆమోదం తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, నాయకులు సత్యం గౌడ్, సూరారం నరసింహులు,, సుధాకర్ రెడ్డి ,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-టేక్మాల్

మండలం ఎల్కుగొండ గ్రామం బొల్లి కుంట తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, బీజేపీ టేక్మాల్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రవిలు ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చేస్తున్న అభివృద్ధి పనులే తమను పార్టీలోకి ఆకర్షించేలా చేశాయన్నారు. మూడవత్ రాములు గణపతి శ్రీను అశోక్ గోపాల్ ప్రకాష్ జైపాల్ నరేష్ విట్య గణేష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ మెంబర్ మహేందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రమేశ్ నాయక్ మండల అధ్యక్షులు సర్దార్ సర్పంచ్ నారాయణ ఆనందం చందర్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ సబ్ జైల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద సూచనల మేరకు జేఎఫ్ సిఎం కల్పన మెదక్ సబ్ జైలును తనిఖీ చేశారు. జైలులో ఉన్న ఖైదిల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. వంటశాలను తనిఖీ చేసి ఆహారం గురించి జైలు పర్యవేక్షణ అధికారితో చర్చించారు. న్యాయ విజ్ఞాన సదస్సులో ముద్దాయిలకు వివిధ అంశాలపైన లీగల్ ఏడ్ అపాయింట్మెంట్, జైల్ అదాలత్, ప్లీ భార్గెనింగ్ చట్టాల పైన అవగాహన కల్పించినారు. శ్రీనివాస్, జైలు సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

చేబర్తి పాఠశాలలో టై, బెల్టులు అందజేత



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోని చేబర్తి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులు ర్యాకం కనకయ్య, పాలే శేఖర్‌లు ఉచితంగా విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. శనివారం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించిన సందర్భంగా వారు విద్యార్థులకు టై, బెల్టులు అందజేశారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, పాఠశాల ప్రదానోపాధ్యాయులు నర్సింలు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధతో విద్య నేర్చుకోవాలని ప్రైవేట్ పాఠశాలల కన్న ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. పాఠశాలలో తల్లిదండ్రులు భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, నాగమణి, స్వాతి, సుదీష్ణ, వివి భావాని, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, నాయకులు పోయిల మల్లేశం, విద్యార్థులు తదితరులున్నారు.

ప్రశాంతతకు మారుపేరు సాయిబాబా నిలయం



ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రశాంతతకు మారుపేరు పుట్టపర్తి సాయిబాబా నిలయమని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. శనివారం పుట్టపర్తి సత్యసాయి బాబా సన్నిధిలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆధ్యాత్మికంగా కూడా రాష్ట్రం ముందుందన్నారు. తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నిర్మాణం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇక్కడి ప్రాంతంలో పుట్టపర్తి సత్యసాయిబాబా ఆలయం మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తుందన్నారు. రథోత్సవ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు అందుకున్నారు.

ప్రిన్సిపాల్ సెక్రెటరీకి మొక్కను అందజేసిన కలెక్టర్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయాకు శనివారం జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌లు కలిసి మొక్కను అందజేశారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సందీప్ సుల్తానీయాను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న పంచాయతీరాజ్ పనుల గురించి చర్చించారు.

29న సడక్ బందును విజయవంతం చేయాలి



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధనకై ఈ నెల 29న జేఏసీ తలపెట్టిన సడక్ బందును, విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు చెట్కూరి కమలాకర్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా దూళ్మిట్ట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమురవెల్లి, దూళ్మిట్ట, మద్దూరు, మండలాలతో కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గద్దల మహేందర్, సుందరగిరి భాస్కర్, జేఏసీ గ్రామ శాఖ కన్వీనర్ లు మహిపాల్, రమేష్, సభ్యులు సాగర్, బ్రహ్మాచారి, బాలరాజు, సంపత్, కనకరాములు, పరమేష్ , తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సహకారంతో బోరు మంజూరు



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక సహకారంతో నూతన బోరు మంజూరైందని కౌన్సిలర్ బత్తుల స్వామి తెలిపారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో పెద్దమ్మ దేవాలయం వద్ద బోరుబావి పనులను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కౌన్సిలర్ బత్తుల స్వామి శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఎంపీ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 7వ వార్డు కౌన్సిలర్ దివిటీ కనకయ్య విష్ణువర్ధన్ రెడ్డి,లోకని రాజేందర్, స్వామి, నర్సింలు, బాలకృష్ణ, మల్లేశం, పలువురు పాల్గొన్నారు.

యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ లో డిల్లివాల హోటల్ గల్లీలో యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి మండపంలో అతి పెద్ద గణపతి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మండపం ప్రతి రోజూ మధ్యాహ్నం అన్నదానం రాత్రి అల్పాహారం అందజేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శనివారం మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, చందన రవీందర్, భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ వారు అతిపెద్ద గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో నవరాత్రి వేడుకలు నిర్వహించడం అభినందనీయం అని, ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు కైలాస ప్రభాకర్, బి ఆర్ ఎస్ యూత్ పట్టణ అధ్యక్షులు గడియారం స్వామి చారి, బాలకుమర్, మల్లేశం, మైనార్టీ నాయకులు లతీఫ్, యంగ్ స్టార్ యూత్ సభ్యులు శ్రీధర్ చారి, సాయి, నరసింహ సింగం, శివ సాగర్, అఖిల్, నవాజ్, సాదుల్, సహానాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో సామాజిక తనిఖీ గ్రామ సభ



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో ఉపాది హామి పథకం కింద 2021-23 సంవత్సరాలలో ఉపాది హామి పథకం నిర్వహించిన పనులకుగాను గ్రామ సభను నిర్వహించారు. ఇప్పగూడెం సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి అధ్యక్షతన శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 01/07/21-03/03/23 కాలంలో నిర్వహించిన పని వివరాలు, కూలీల డబ్బుల చెల్లింపులపై ఎస్ఆర్పీ బాలు, సమక్షంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, టిఏ సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సిఏ హరిక బీఆర్పోలు బీమేష్, శ్రీనివాస్, ఆశా వర్కర్ వెంకటమ్మ ఉపాదిహామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

మంత్రిపై విసుగు చెందిన నియోజకవర్గ ప్రజలు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట నియోజకవర్గంను గత 30 సంవత్సరాల నుంచి మామ, అల్లుండ్లు తమ గుప్పెట్లో పెట్టుకొన్నారని, వారి పాలనపై ప్రజలు విసుగు చెందారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పాలమాకులలో తమకు ఎందుకు ప్రభుత్వ పథకాలు రావని ప్రశ్నిస్తూ బ్యానర్ వెలిసిందన్నారు. ఈ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, జయంత్, కనకయ్య, గుండూకడి నరేష్, సందబోయిన పర్శరాంలు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సమస్యలు పరిష్కరిస్తాం



- ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

నాయి బ్రాహ్మణ సమస్యలు తక్షణమే పరిష్కారం చేస్తామని ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ నియోజకవర్గంలో నాయి బ్రాహ్మణ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంఘం ప్రతినిధులు ప్రతాప్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంతో పాటు స్థలం కేటయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 50 సంవత్సరాలు నిండిన నాయి బ్రాహ్మణ వృత్తి పెన్షన్ పథకం కోసం మంత్రి దృష్టికి తీసుకుపోతానన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సుధాకర్, యాదగిరి, వెంకటయ్య తదితరులున్నారు.

రెవిన్యూ డివిజన్ సాధన కోసం పాపన్న స్పూర్తితో పోరాడుతాం

- గీత పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ బుచ్చిరాములు గౌడ్
- రిలే నిరాహార దీక్షలో గౌడ కులస్తులు



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం సర్వాయి పాపన్న స్ఫూర్తితో పోరాడుతామని గీత పారిశ్రామిక సహకార సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షుడు అంబాల బుచ్చి రాములు అన్నారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణ కేంద్రంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో చేర్యాల పట్టణ గౌడ సంఘం నాయకులు కూర్చోగా వారికి జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ ఆగంరెడ్డి కండువాలు వేసి ప్రారంభించారు. అనంతరం బుచ్చి రాములు మాట్లాడుతూ గోల్కొండ కోటను ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న వారసులుగా డివిజన్ ఏర్పాటు అయ్యేంతవరకు జేఏసీ నిర్వహిస్తున్న పోరాటాలలో భాగస్వాములై ఉద్యమంలో ముందుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ పరమేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 29న జేఏసీ తలపెట్టిన సడక్ బంద్ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దీక్షలో సహకార సంఘం ఉపాధ్యక్షులు బుడిగె వెంకటేష్, కార్యదర్శి చెక్కిళ్ళ కనకయ్య, డైరెక్టర్లు పచ్చిమడ్ల వెంకటయ్య, బొంగోని భాస్కర్, కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ పచ్చిమడ్ల సిద్దిరాములు, కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, నాయకులు పోతుగంటి ప్రసాద్, అంబటి అంజయ్య, బుడిగె రమేష్, ఆకుల నరేష్, ఆకుల వెంకటేశం, ఆకుల భానుచందర్, బుడిగె సత్యనారాయణ, గుడాల నరసయ్య, పారమ్మ బాలేష్, ఫారమ్మ శ్రీరాములు, ఆంజనేయులు, పచ్చిమడ్ల ప్రేమ్ కుమార్, శ్రీహరి, గుడాల గణేష్, కోరుగొప్పుల సిద్ధార్థ, పోతుగంటి కిష్టయ్య, తాటిపాముల పర్శరాములు, బుడిగె శ్రీనివాస్, కొయ్యడ శివప్రసాద్, అజయ్ కుమార్, అంబటి శ్రీధర్, గుడాల లింగయ్య గౌడన్నలు కూర్చోగా వారికి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, టీడీపీ చేర్యాల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదగిరి, చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు తడక లింగం, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు కందుకూరి సిద్ధి లింగం గుప్తా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారు సిద్దయ్య, మద్దూరు మండల జేఏసీ నాయకులు ఆలేటి యాదగిరి, పంచతంత్ర పాఠశాల కరస్పాండెంట్ బాలకిషన్ గౌడ్, జేఏసీ మండల నాయకులు బిజ్జ రాము, తాడెం వెంకట స్వామి, బోయిని మల్లేశం, నీలం వినయ్ సంఘీభావం తెలిపారు.

కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు గడ్డి

- పట్టించుకోని ఎంపీడీవో



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు మొలకెత్తి అపరిశుభ్రంగా ఉన్నా ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా మొలవడంతో దోమలకు పాములకు నిలయాలుగా మారుతున్నానన్నారు. ఏ సమయంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని కార్యాల పనులపై వచ్చే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను స్వచ్ఛత హి సేవ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఒకపక్క కార్యక్రమాలు చేపడుతుంటే స్వచ్ఛత హి సేవ కార్యక్రమానికి అధికారిగా ఉన్న ఎంపీడీవో తన కార్యాలయం చుట్టూ పరిశుభ్రం చేసి గ్రామాలపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

తడి పొడి చెత్త సేకరణపై అగగాహన పెంచుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తడి పొడి చెత్త సేకరణపై చదువుకుంటున్న విద్యార్థులు అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ సూచించారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సివి రామన్ స్కూల్ పాఠశాల విద్యార్థుల సందర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు తడి పొడి చెత్త సేకరణ కేంద్రంపై అవగాహన కలిగి ఉండడం మంచి పరిణామమన్నారు. సేంద్రియ ఎరువు తయారి కేంద్రాలను విద్యార్థులు పర్యటించి అవగాహన చేసుకుంటే భవిష్యత్తులో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు తడి చెత్త పొడి చెత్త సేకరణపై ప్రతి ఒక్కరికి వివరించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పొడి చెత్త ని సేకరించిన అనంతరం జరిగే రిసైక్లింగ్ ప్రక్రియను, తడి చెత్తతో ఎరువు తయారు చేసుకొనే పద్ధతిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శానిటేషన్ కార్మికలు చేసే సేవను పిల్లలకి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, కమీషనర్ రాజశేఖర్, కౌన్సిలర్ కొంకటి నళిని దేవి అధికారులు సాయి ప్రణీత్, ఆర్ ఐ కృష్ణ, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, శంకర్ , సివి రామన్ స్కూల్ అధ్యాపకులు కిరణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పాలిట శాపం కేసీఆర్ ప్రభుత్వం

- బీఎస్పీ నాయకులు



నవతెలంగాణ-గజ్వేల్

నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి 1300 మంది విద్యార్థుల బలిదానాల మీద తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులపై కేసీఆర్ ప్రభుత్వం కక్ష పూరిత వైఖరి కొనసాగిస్తుందని గజ్వేల్ బీఎస్పి నాయకులు కర్ణాకర్, ఓం ప్రకాష్‌లు ఆరోపించారు. శనివారం పట్టణంలో ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 లక్షల నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతూ నిర్లక్ష్యం పూరితంగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించి రెండవ సారి కూడా రద్దు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ నిరుద్యోగ వ్యతిరేక కేసీఆర్ ప్రభుత్వ వైఖరిని ఎండగడతామన్నారు. మొత్తం కమీషన్ తక్షణమే రద్దు చేసి, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా సీఎం రాజీనామా. చెయ్యాలన్నారు. . కమీషన్ ను పూర్తిగా ప్రక్షాళన చేసి కొత్త కమిషన్ ద్వారా మాత్రమే మిగతా పరీక్షలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి లు కొండనోళ్ళ నరేష్ , కెతోజి వినోద్, ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం, కోశాధికారి మొండి కర్ణాకర్ ,ప్రధాన కార్యదర్శి కానుగుల రమణాకర్ , ఈసీ మెంబెర్ ఆశని కనక ప్రసాద్, కుకునూర్ పల్లి మండల అధ్యక్షులు బక్కోళ్ల కర్ణాకర్, పెంటకాడి సుధాకర్, రాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

రెండు పూటలా ప్రత్యేక తరగతులు



నవతెలంగాణ-నంగునూరు

పదోతరగతి విద్యార్థులకు త్వరలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.అశోక్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు శనివారం నంగునూరు మండలం గట్లమల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు నివేదించారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై శ్రద్ధ చూపాలని కోరారు. త్వరలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి, పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఖాళీ సమయంలో చెడు అలవాట్ల బారిన పడకుండా బాగా చదువుకొని గ్రామానికి పేరు తేవాలని కోరారు. హాస్టల్ వార్డెన్ రాజేశ్వరి పాఠశాల విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకుని తన వంతుగా సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్రకుల మహిళల ఆధిపత్యం కోసం మహిళా బిల్లు

- ఇండియా కూటమి దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

సంపూర్ణంగా అగ్రవర్ణ మహిళల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని నిరసిస్తూ, మహిళా బిల్లు ఆమోదానికి మద్దతు తెలిపిన ఇండియా కూటమి పార్టీల దిష్టిబొమ్మను శనివారం హుస్నాబాద్ పట్టణంలో ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజక వర్గ నాయకులు బోయిని సదన్ మహారాజ్ మాట్లాడుతూ 33% మహిళ రిజర్వేషన్ బిల్లు సంపూర్ణంగా అగ్రవర్ణ మహిళ రిజర్వేషన్ బిల్లుగా ధర్మసమాజ్ పార్టీ అభివర్ణిస్తుందన్నారు. ఈ బిల్లు ద్వారా మళ్లీ అగ్రవర్ణ మహిళలే పార్లమెంట్, అసెంబ్లీలోకి ప్రవేశిస్తారన్నారు. ఈ మహిళ బిల్లును ధర్మ సమాజ్ పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. 33% మహిళా రిజర్వేషన్ బిల్లు, బీసీ ఎస్సీ ఎస్టీలు, మత మైనారిటీల మహిళలకు 90% ఉప కోటా కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారం లోకి రావాలని చూస్తున్నా ఇండియా కూటమి, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఉప కోటాను కోరకపోవటం ద్వారా ఈ పార్టీలను అగ్రవర్ణ పార్టీలుగా చూస్తున్నామన్నారు. అదేవిధంగా ఎంఐఎం నుంచి అసుదుద్దీన్ ఓవైసీ మత మైనారిటీల మహిళలకు ఉప కోటా కేటాయించాలని డిమాండ్ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏళ్లన్న, భిక్షు, వెంకటేష్, సతీష్, నరేశ్, శ్రావణ్, నీలేష్, రామకృష్ణ, లక్ష్మి, విజయ, కోమల, శారద, రేణుక, సారవ్వ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో మొట్టమొదటిగా రుద్రాక్ష ఎగ్జిబిషన్ మేళా

- ఈ నెల 25న ప్రారంభం



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

అతి పవిత్రమైన రుద్రాక్ష ఎగ్జిబిషన్ మేళాను సిద్దిపేటలో మొట్టమొదటిసారిగా ఈ నెల 25 నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు రుద్రాక్ష నిపుణులు మేనేజింగ్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ శనివారం తెలిపారు. సిద్దిపేటలోని రత్నదీప్ సూపర్ మార్కెట్ పైన సుశీల్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 25న ప్రారంభించనున్నట్లు తెలిపారు. నాలుగు రోజులపాటు ఈ మేళ కొనసాగుతుందని ఇందులో ద్విముకి, త్రిముఖి, చతుర్ముఖి, పంచముఖి మొదలైన ఇరవై ఒక్క ముఖాలతో కలిగిన రుద్రాక్షలతో పాటు స్పటికా తులసి, నవరత్న మాలలు, సాలిగ్రాములు, మర్కట శివలింగాలకు సంబంధించిన దైవమైన వస్తువులు లభిస్తాయని ఆయన తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ నాలుగు రోజులపాటు కొనసాగుతుందని సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతక ప్రకారం పేర్ల ప్రకారం సరిపోయే రుద్రాక్షలను ఇవ్వడం జరుగుతుందన్నారు.

వినాయకుని ఆకారంలో మెరీడియన్ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సిద్దిపేటలోని మెరీడియన్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థులు తమ భక్తిని చాటుకున్నారు. పాఠశాల మైదానంలో విద్యార్థులంతా కలిసి వినాయకుడి ఆకారం, ఓం, స్వస్తిక్, ఆకారంలో కూర్చొని దండం గణపయ్య అండగా ఉండుము గణపయ్య అంటూ వినాయకుడి నామస్మరణతో సంబరాలు చేసుకున్నారు. పాఠశాల ప్రాంగణం అంతా వినాయకుడి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి , సౌజన్యలు మాట్లాడుతూ సమాజాన్ని పాఠశాలలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రతి పండుగను మతాలకు అతీతంగా పాఠశాలలో అంగరంగ వైభవంగా జరుపుతామని, విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వం

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య



నవతెలంగాణ-మిరు దొడ్డి

బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఇటీవల ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించిన నేపథ్యంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు భారాస శ్రేణులు ఆయనను కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేతస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేస్తానన్నారు. తనకి బాధ్యత అప్పగించినందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, వైసిపి రాజులు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాల మల్లేశం గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు హమ్మద్, గ్రామ అధ్యక్షుడు బాబు, నాయకులు లింగం, సత్యనారాయణ, భూపతి, భాగులు, పర్శరాములు, ప్రతాప్ రెడ్డి తదితరులున్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలి

- గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి



నవతెలంగాణ -గజ్వేల్

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించినప్పుడే పరిపుష్టమైన పిల్లలకు జన్మనిస్తారని గజ్వేల్ స్పెషల్ అధికారి ముత్యం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గడ ఆఫీసు బ్లాక్ లో. పోషకాహార వారోత్సవాలు ఘనంగా జరిగినాయి. వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలకు కేసీఆర్ అందిస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అంగన్‌వాడి టీచర్, ఆయాలు చిన్నారులను బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తల్లిదండ్రులు తమను నమ్ముకుని అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను వదిలేసి పోతారని వారిని జాగ్రత్తగా చూడాలన్నారు. చిన్నారులకు మంచి ఆహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి పగ మల్లేశం, స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్, సౌజన్య, అంగన్వాడి సిడిపిఓ వెంకట రాజమ్మ, డిస్టిక్ పోషన్ అభియాన్ కోఆర్డినేటర్ వెంకట ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్స్ భవాని సుప్రియ సునీత సంగీత ,శ్రీలక్ష్మి , సునీత, అంగన్వాడి కార్యకర్తలు గ్రామాల నుండి వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లలు కిశోర బాలికలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పోతన రచనలు ఆదర్శం



నవ తెలంగాణ-సిద్దిపేట

మహాకవి బమ్మెర పోతన రచించిన రచనలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కవి శ్రీచరణ్ సాయిదాస్ అన్నారు. పోతన జయంతి సందర్భంగా శనివారం సిద్దిపేటలో జరిగిన కార్యక్రమంలో పోతన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత పామర జనరంజకంగా పోతన రచనలు ఉంటాయని, పోతన జీవితంస్ఫూరిని నింపుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కవులు ఉండ్రాళ్ళ రాజేశం, బస్వ రాజ్ కుమార్, మిట్టపల్లి పరుశరాములు, కేసుగారి రాములు, బెజుగామ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమార్చన, అన్నదానం

నవతెలంగాణ-చేర్యాల

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డు లో మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కొమురవెల్లి దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఐదవ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్,యూత్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

కమీషన్‌పై ప్రజలకు విశ్వాసం లేదు



నవతెలంగాణ-గజ్వేల్

ఒక్క కేసీఆర్ కుటుంబానికి తప్ప, కమిషన్‌పై ప్రజలెవరికి విశ్వాసం లేదని బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ నిరుద్యోగ బిడ్డల పక్షాన నిలబడ్డందుకు న్యాయ వ్యవస్థకు ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్-1 రెండవ సారి రద్దు కావడానికి ముమ్మాటికి కేసీఆర్ నిరంకుశ కుటుంబ పాలననే కారణమన్నారు. 9 ఏళ్లలో ఒకే ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చి ఆ పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేని చేతకాని అసమర్థ సీఎం కేసీఆర్ లక్షలాది యువత భవిత ప్రశ్నార్ధకం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థ సర్కారుకు తెలంగాణ సమాజం బుద్ధి చెపుతుందన్నారు. కమీషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి కొత్త వారిని నియమించిన తరువాతనే మిగతా పరీక్షలను నిర్వహించాలని, ఈ కేసును వెంటనే సీబీఐకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మఠం మహిపాల్ యాదవ్, బీజేవైఎం గజ్వెల్ అసెంబ్లీ కన్వీనర్ మన్నే శేఖర్, బీజేవైఎం ములుగు మండల అధ్యక్షులు మల్యాల స్వామి, బీజేవైఎం ములుగు మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్, బీజేవైఎం నాయకులు కొమ్ము నాగరాజు, రోహిత్ ముదిరాజ్ తదితరులు పాలుగోన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 24 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

30న ఆయిల్ ఫామ్ పరిశ్రమ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నంగునూరు



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఆయిల్ ఫామ్ కర్మగార నిర్మాణ పనులకు ఈ నెల 30న శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ చల్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. నంగునూరు మండలం నర్మెట గ్రామంలో 247 కోట్లతో ఆయిల్ ఫామ్ కర్మాగారం ఏర్పాటు చేయడం ఇక్కడ రైతుల అదృష్టమని తెలిపారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక కృషి మేరకే ఇక్కడ కర్మగారాన్ని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారులు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, సొసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ, ఎంపీటీసీ బెదురు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-తొగుట



స్వచ్ఛత హే సేవ ద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ మంగ రేణుక నర్సింలు తెలిపారు. శనివారం మండలంలోని లింగంపెట గ్రామంలో స్వచ్ఛత హే సేవ వార్షికోత్సవం సంద ర్భంగా పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ ఉన్న పరిసరాల ను పరిశుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఆశ శిరిన్,సీఏ కవిత,ఎఫ్ఏ రాజయ్య,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతతో రైతుల ఇక్కట్లు



నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలంలో రైతులకు యూరియా సరైన సమయానికి అందకపోవడంతో రైతులు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రభుత్వాలని చెప్పుకుంటూ కాలం వెల్లదీస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పంటను కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న రైతులకు సమయానికి యూరియా అందక పంట పాడైపోతుందనే ఆందోళన చెందుతున్న పరిస్థితి నెలకొంది. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార గోదాం వద్ద యూరియాను కొనుగోలు చెసేందుకు బారులు తీరారు. ఇటీవల వర్షాలు కురియడంతో పత్తి, వరి, మొక్కజోన్న తదితర పంటలకు యూరియ అత్యవసరంగా మారింది. ఇలాంటి సమయంలో యూరియ కొరతతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. వ్యవసాయ అధికారులు సరైన అంచనా వేసి అవసరమైన యూరియను తెప్పించడంలో లోపం జరుగుతుందా లేక ప్రభుత్వం నుంచి సరైన యూరియ అందడం లేదా అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదనుగా భావించి ఫర్టిలైజర్ దుకాణాదారులు తమ చేతివాటం ప్రదర్శిస్తున్నారని రైతులు తెలుపుతున్నారు. ఇకనైన అధికారులు స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందించాలని పలువురు కోరుతున్నారు.

అవసరమైన యూరియ అందుబాటులో ఉంది

రైతులకు అవసరమైన యూరియ అందుబాటులో ఉంది. రైతులు ఆందోళన చెందవద్దు. వ్యవసాయ సహకార సంఘానికి సుమారు 70 టన్నుల యూరియా వస్తుంది. అలాగే బస్వాపూర్, సముద్రాల పరిధిలో సుమారు 50 టన్నుల యూరియా అందుబాటులో ఉంది. అలాగే ప్రయివేట్ ఫర్టిలైజర్ దుకాణాదా రులు అధిక దరలకు అ మ్మితే తమదృ ష్టికి తీసుకురావాలి.



- మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్

తాత బాగున్నరా... సార్ ఇచ్చిన గొర్రెలు ఎట్లా ఉన్నాయి

- రాష్ట్ర యూత్ వి ఏ జెడ్ అధ్యక్షులు ఎండి.జుబేర్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

తాత ఎట్లున్నావే.... బాగున్నావా.. సార్ ఇచ్చిన గొర్రె పిల్లలు ఎట్లా ఉన్నాయి? బాగున్నాయా... ఇప్పటికి ఎన్ని ఈతలు ఈనయ్... ఎంత మంద అయింది... అంటూ రాష్ట్ర యూత్ వింగ్,ఏజెడ్ వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ జుబేర్ గొర్రె కాపరులను ఆప్యాయంగా పలకరించారు. శనివారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండల పరిధిలో అటుగా వెళుతున్న గొర్రె కాపరులను ఆపి వారి అభిప్రాయాలు తెలుసుకు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై గొర్రె కాపరులను పలకరించారు. రాష్ట్ర నాయకులు జుబేర్ తో గొర్రె కాపర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక గొల్ల కురుమలకు సీఎం కేసీఆర్ పెద్ద కొడుకు అయిండు బిడ్డ అంటూ సమాధానం ఇచ్చారు. 21 గొర్రెలు మాకు ఇస్తే ఇప్పటికే 60 గొర్రెల మంద అయింది. మాకు చాలా సంతోషంగా ఉందంటూ సమాధానం ఇచ్చారు. గొర్రెలే కాకుండా రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సారు కే దక్కుతుంది అన్నారు. ఉచిత కరెంటు, పింఛన్లు, రైతు రుణమాఫీ, ఖాళీ స్థలంలో గృహ నిర్మాణం, లాం టివి ఎన్నో ప్రవేశపెట్టి మా బతుకుల్లో వెలుగు నింపిండు. ఈసారి ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేస్తాం మల్ల సీఎం కేసీఆర్ సార్‌ని గెలిపించుకుంటామంటూ జుబేర్‌తో వ్యాఖ్యానించారు. అంతేకాకుండా ఎవరెవరు వస్తున్నారు ఏదో చెబుతున్నారు అది కేవలం ఈ చివరి ఆ చెవి నుంచి వదిలేస్తున్నాం అంటూ తెలిపారు. బతుకులలో



వెలుగు నింపిన కారుకే ఓటేస్తాం తప్ప గాలి మాటలు చెప్పే నాయకులకు ఓటు వేసే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. అయితే ఈసారి సార్‌కు ఓటు వేసి ఎంత మెజారిటీతో గెలిపిస్తారు అని జుబేరు అడగడంతో లక్ష పై మెజారిటీ సార్‌కు వస్తుందని గొర్రెల వైపు వెళ్లిపోయారు.

రహదారులను పరిశీలించిన సందీప్ కుమార్ సుల్తానియా

నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా జిల్లా పర్యటనలో భాగంగా ములుగులోని నర్సరీని పరిశీలించారు. రాజీవ్ రహదారి నుంచి సిద్దిపేట మండలంలోని పొన్నాల, కిస్తాసాగర్, ఎన్సాన్‌పల్లి, వెంకటాపూర్, బుస్సాపూర్ మీదుగా గుడికందుల వరకు రహదారి, హుస్నాబాద్ మండలంలోని వివిధ రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఎన్ సి సంజీవరావు, ఈఈ శ్రీనివాసరావు, డీఈ, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో పీఎంజీఎస్‌వై కింద మంజూరైన నిధులతో బూరుగుపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా ముస్తాబవుతున్నాయన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ వంటేరు విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు రూ.3,57,72000 ఖర్చుతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో రాజీవ్ రహదారి నుంచి మల్లన్న సాగర్ వరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సులభంగా ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ ఏజీ సంజీవరావు, చీఫ్ ఇంజనీర్ జి సీతారాములు, సూపరింటెండెంట్ ఇంజనీర్ పి జోగారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజయ్ కుమార్, మండల కో ఆప్షన్ అబ్దుల్, రాజు,గ్రామ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి నుండి జగదేవపూర్ మండలం ఇట్యికాల గ్రామం 2.5 కిలోమీటర్ల పోడువున పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో రీన్యూవల్ లో బాగంగా బీటీ రోడ్డు ను ఇటీవల మరమ్మత్తులు చేశారు.శనివారం పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ రోడ్డు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఎర్రవల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతి ముఖ్య కార్యదర్శికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ సంజీవరావు, ఈఈ శీనువాస్ రావు, డీఆర్డీవో జయదేవ్, డీఈ ప్రభాకర్, ఎంపీడీవో ప్రవీణ్, ఎంపీవో రాజలింగం, ఏఈ పాషా, పంచాయతీ కార్యదర్శి, వివాసరెడ్డి తదితరులున్నారు.

దౌల్తాబాద్‌లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

నవతెలంగాణ-దౌల్తాబాద్




మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో బీజేపీ కార్యకర్త ముత్యంగారి పోచయ్య తండ్రి ముఖ్యంగారి సత్తయ్య, జీర్కపల్లి కుమ్మరి బిక్షపతి, ఉప్పర్ పల్లి సర్పంచ్ కళాలి చిత్తారి గౌడ్ సోదరుడు కలాలి లక్ష్మీనారాయణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. అదే మాదిరిగా ఇటీవల జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో టెట్ పరీక్ష రాయడానికి వెళుతుండగా తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయాలపాయాలైన కౌకూరి నాగరాజు, మహ్మద్ షాపూర్ గ్రామానికి చెందిన అబ్బాగౌని ఆంజనేయులు గౌడ్‌లను, అనారోగ్యంతో కార్పోరేట్ వైద్య నిమిత్తం యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు వారి నివాసానికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించారు. మెరుగైన వైద్యసేవలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజు కిషన్, స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, భూపాల్ రెడ్డి, సత్యనారాయణ గౌడ్, మామ షాపూర్ మాజీ సర్పంచ్ అబ్బా గౌరీ రామస్వామి గౌడ్, నరసింహులు, రమేష్ గౌడు, అందే అనిల్ రెడ్డి, బోరింగ్ శ్రీనివాస్, తుమ్మల గణేష్ లోతుమడ్ల సుచిత్ గౌడ్, రంజిత్ గౌడ్, ఉప్పరపల్లి రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు చౌడు చెరువులో విష ప్రయోగం

- ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు





నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు చౌడు చెరువులో చేపలను చంపేందుకు విష ప్రయోగం జరిగిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన వివరాలు వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని చౌడు చెరువులో చేపల పెంపకంతో పాటు వచ్చే ఆదాయంపై 183 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు .ఇటీవల చేప విత్తనాన్ని కొనుగోలు చేసి చెరువులో వదిలామన్నారు. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు మత్తడి సమీపంలో చేపలు మృత్యువాత పడేవిధంగా గుర్తుతెలియని మందు డబ్బాలను నీటిలో కలిపారు. దీంతో నీళ్ల మందులతో కలుషితమై చేప పిల్లలు నీరు త్రాగి చనిపోయే ప్రమాదం ఉంది. అలాగే చెరువు నీళ్ల మూగ జీవాలు గేదెలు, గొర్రెలు మేకలు, తాగి మృతి చెందే ఆకాశం ఉందని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో చౌడు చెరువు కబ్జా గురవుతున్న నేపథ్యంలో విషపూరితమైన మందు డబ్బాలు చెరువులో చెరువులో దర్శనమివ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రి హరీష్ రావు వచ్చిన సందర్భంగా మత్స్యకారులు ఫిర్యాదు కూడా చేశారు. భూములకు రెక్కలు రావడంతో తహశీల్దార్ కార్యాలయం పక్కనే ఉన్న చెరువును పూడ్చి వేసేందుకు కొంతమంది భూ బకాసురులే ఈ ఘటనకు పాల్పడి ఉండొచ్చని మత్స్యకారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘట నపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇందుకు కారణమైన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరారు.


మీర్జాపూర్‌లో ప్రత్యేక పూజలు చేసిన ఎంపీపీ


నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో గణనాధునికి శనివారం హుస్నా బాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులతో పాటు మండ ల ప్రజలు సుఖ సంతోషాల తో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణంతో భూగర్భ జలాలు పెరిగాయి





నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ ప్రాజెక్టును నిర్మాణం చేయడంతో భూగర్భ జలాలు పెరిగాయని డీఈఈ శ్రీనివాస్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 23వ తేదీ ఫిబ్రవరి 2022 న మల్లన్నసాగర్ ప్రాజెక్టును సీఎం కేసీఆర్ ప్రారంభించిన విషయం తెల్సిందేనన్నారు. అప్పటి వరకు పంపింగ్ చేసి రిజర్వాయర్‌లో గరిష్టంగా 15 టీఎంసీల సామర్థ్యంతో నీరు నిల్వ ఉంచారని తెలి పారు. సిద్దిపేట, దుబ్బాక, సిరిసిల్ల నియోజకవర్గాల్లోని 91 చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లను రెండు సీజన్లలో నింపేందుకు రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న నీటి నుంచి 2.4 టీఎంసీల మేర వినియోగిస్తూ ప్రధాన కాలువ ద్వారా నీటిని సరఫరా చేశామన్నారు. అదేవిధంగా గొలుసుకట్టు నెట్‌వర్క్‌ల ద్వారా ట్యాంకుల ఫీడింగ్ చేస్తున్నామని చెప్పారు. వేడి సమయం, వేసవి కాలంలో కమాండ్ ఏరియాలో భూగర్భ జలాలు 76 అడుగుల లోతు నుంచి 36 అడుగులకు పైకి పెరగడం వల్ల ఆయా ప్రాంతాల్లో పంటలకు బోర్ బావుల ద్వారా పుష్కలంగా నీరు అందుతుందన్నారు. ప్రాజెక్టులో తగ్గిన నీటిని నింపేందుకు ఈ నెల 7వ తేదీన మల్లన్నసాగర్ పంపుహౌస్ వద్ద నీటిని ఎత్తి పోసేందునకు పంపులను ప్రారంభించామన్నారు. అప్పటి వరకు ప్రాజెక్టులో 10.90 టీఎంసీల నీరు నిలువ ఉందన్నారు. ఈ సీజన్ 2023-24 సంవత్సరంలో 16 రోజుల పంపింగ్ పూర్తయిందని ఇప్పటి వరకు 4.50 టీఎం సీల నీరు ఎత్తిపోసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో 15.50 టీఎంసీల నీరు నిల్వ ఉందని అన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. సమాజిక సంక్షేమ ఆలోచనలను ప్రజల్లో నింపుతూ ఎలాంటి పక్షపాత దోరణి అవలంబించకుండా సమసమాజ సేవా చేయడం, వాలంటీర్ల జీవన ప్రమాణాలు మెరుగుపర్చి అవసరమైన ప్రతి ఒక్కరికి సేవలను అందించడమే ఎన్ఎస్ఎస్ ఉద్దేశమని కళాశాల ప్రధానాచార్యులు హిమ భింధు విద్యార్థులకు సూచించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నర్సింహా చారి,బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటి కాలుపై నిలబడి అంగన్వాడీల ధర్నా



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా దుబ్బాకలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకుంది. శనివారం ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి దండం పెడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ, వివిధ మండలాల అంగన్వాడీ ఉద్యోగులు, ఆయాలు ఉన్నారు.

పేరెంట్ టీచర్ సమావేశానికి విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్



నవతెలంగాణ-మర్కుక్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశానికి ఆయన హజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించారు. పాఠశాల, విద్యార్థుల ప్రగతిని చూచి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో అసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓంకార్ రాధ కృష్ణ, రామకృష్ణ, హరిక,పాఠశాల యాజమాన్య కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, వివిలు,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

డిసెంబర్‌లోగా మున్సిపల్ బిల్డింగ్ పూర్తి చేయాలి

- అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్‌లో నిర్మిస్తున్న కొత్త మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్ డిసెంబ ర్‌లోగా పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్ కాంట్రాక్ట ర్‌ను ఆదేశించారు. శనివారం హుస్నా బాద్ పట్టణంలో అడిషనల్ కలెక్టర్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. వైకుంతధామం, కొత్త మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు పరిశీలించి నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్లకు నాణ్యతలో ఎలాంటి లోపం లేకుండా పనులు చేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంకును సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న కమిషనర్ రాజశేఖర్, ఈ ఈ వీర ప్రతాప్, ఆర్ఐ కృష్ణ, సీఈవో రాజు, ఈఈ రవి తదితరులు పాల్గొన్నారు.

తల్లులు పౌష్టికాహారం తినాలి


- సిడిపిఓ జయమ్మ



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కట్కూరు గ్రామంలో సిడిపిఓ జయమ్మ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ లక్ష్మి జెడ్పిటిసి మంగా, సర్పంచ్ అశోక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను గుర్తించి అనేక ఫలాలు అందిస్తున్నారన్నారు. అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు జీతాలు పెంచిన ఘనత కేసిఆర్ ది అని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అన్ని రకాల పౌష్టికాహారం అందిస్తూ బలమైన సమాజం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా ఆరోగ్యలక్ష్మి న్యూటిషన్ కిట్లు, కేసిఆర్ కిట్లు, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రేణుక, సుజాత, కవిత, బ్లాక్ కోఆర్డినేటర్ కిరణ్, ఐసిడిఎస్ రాజు, అంగన్వాడీ టీచర్లు అరుణ, రజిత, అనసూయ, రవళి, కార్యదర్శి మోహన్, గర్భిణి స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమం



నవతెలంగాణ-మద్దూరు


ఆజాద్‌కా అమృత్ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మేరీ మెట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని మద్దూరు మండల కేంద్రంలో సర్పంచ్ కంఠరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీఓ కాజా మొయినుద్దీన్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో 23 గ్రామ పంచాయతీల నుంచి. పిడికడి మట్టి ఒక కలశంలో వేసి ప్రతి గ్రామపంచాయతీ నుంచి తీసుకువచ్చి 23 కలశాలను సేకరించినట్లు వారు తెలిపారు. ఈ కలశాలను జిల్లా కేంద్రానికి పంపించి. అక్కడి నుంచి తెలంగాణ రాష్ట్రం తరపున ఢిల్లీకి పంపించనున్నట్లు వారు తెలిపారు. కర్తవ్ పథ్ వద్ద 7500 కలశాలలో సేకరించిన మట్టితో 75 మొక్కలు పెట్టి వాటికి అమృత వాటిక నామకరణ చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంగరాజు, అధ్యాపకులు, పాల్గొన్నారు.



పెద్దమ్మ గూడెంలో గణనాథుడి నిమజ్జనం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో స్థానిక ఛత్రపతి శివాజీ యూత్ గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. వారి భారీ ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిర్వాహకులు చక్కటి కార్యక్రమాలు చేపట్టారంటూ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకులు భక్తులు, స్థానికులు, నాయకులు, పెద్దమ్మ గూడెం గ్రామస్తులు పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించారు.



బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం, బొంతపల్లి, గుమ్మడిదల, దోమడుగు తదితర గ్రామాల్లో బొజ్జ గణపయ్యకు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ.. భక్తుల సహకారంతో అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు గణపతి దేవునికి కుంకుమార్చనలు సమర్పించి.. అన్న సంతర్పణ కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నారం గ్రామంలో మార్వాడి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణలో గ్రామంలోని ప్రతి ఒక్కరు ప్రసాదాన్ని స్వీకరించి భోజనాలు చేశారు.



రాష్ట్రంలో అటకెక్కిన సమాచార హక్కు చట్టం-2005

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో అటకెక్కిన సమాచార హక్కు చట్టం-2005 అటకెక్కిందని సమాచార హక్కు చట్టం ఉద్యమకారులు మహమ్మద్ నిజామొద్దీన్ రషీద్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో టీపీటీఎఫ్ భవన్‌లో సామాజిక, సమాచార హక్కు చట్టం ఉద్యమకారులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామొద్దీన్ రషీద్, యం.శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారీతనం ఉండాలన్నారు. ఎలాంటి దాపరికం లేకుండా ప్రతి పౌరుడికి వాస్తవం తెలియాలి అనే ఉదేశంతో ఏర్పడ్డ చట్టమే సమాచార హక్కు చట్టం-2005 అన్నారు. కానీ ప్రస్తుత పాలకులు అధికారులు ఉద్దేశ పూర్వకంగానే సమాచార హక్కు చట్టాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పూర్తి స్థాయి సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బోర్డులు లేవన్నారు. దరఖాస్తు దారులకు సమాచారం ఇవ్వకుండా గ్రామస్థాయి అధికారుల నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు ఉన్న అధికారులు సమాచార హక్కు చట్టాన్ని నీరుకారుస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర సమాచార కమిషన్ పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. సమాచార హక్కు కమిషన్ కార్యాలయంలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేదు కమిషనర్ లు కూడా లేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి సిబ్బందిని కమిషనర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ 12 వ తేదీన సమాచార హక్కు చట్టం అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వమే అధికారికంగా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. అక్టోబర్ 6 వ తేది నుండి అక్టోబర్ 12 వ తేది వరకు సంగారెడ్డి జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలను జరుపుటకు సామాజిక సమాచార హక్కు చట్టం ఉద్యమకారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భాస్కర్, యాదయ్య , చెంద్రశేకర్, శ్రీను, ఉద్యమకారులు రజనీకాంత్, కృష్ణ, బద్రేష్, కరీం, దత్తాత్రి, సంతోష్ రెడ్డి, మచేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గ సమావేశం బహిష్కరించిన వార్డు సభ్యులు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నరసింహారెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించిన పాలకవర్గం సమావేశాన్ని వార్డు సభ్యులు బహిష్కరించి నిరసన చేపట్టారు. సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకని ప్రశ్నించారు. కాగా ఈ సమావేశంలో ఇటీవల చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధి పనులను పంచాయతీ కార్యదర్శి రాములు పాలకవర్గానికి వివరించారు. అనంతరం పలువురు వార్డు సభ్యులు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న శ్రీభూమి డెవలపర్స్ వెంచర్ నిబంధనలను పాటించకుండా వెంచర్ను ఏర్పాటు చేశారని.. ఆ వెంచర్ పై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడానికి తీర్మానం రూపొందించాలని పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఈ విషయంపై కార్యదర్శి అలా రూపొందించలేమని సభ్యులకు తెలిపారు. దీంతో సర్పంచ్ మినహా.. ఉపసర్పంచ్ డాకూరి మొగులయ్యతో పాటు వార్డు సభ్యులు పూర్తిగా సభను బైకాట్ చేస్తూ సభలో నుంచి బయటకు వెళ్ళి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.. గ్రామంలో గత సంవత్సర కాలంగా శ్రీభూమి డెవలపర్స్ అనే



సంస్థ వెంచర్‌ను ఏర్పాటు చేశారని.. ఈ వెంచర్ అనుమతుల కొరకు జిపి నుండి ఉన్న 25 ఫీట్ల రోడ్డును 40 ఫీట్లుగా తప్పుడు పత్రాలను సృష్టించి హెచ్ఎండిఏ అనతులు పొందారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటివరకు గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన 10శాతం భూమిని కేటాయించకుండా ఫ్లాట్లను క్రయ విక్రయాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ విషయంపై గత మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి దృష్టికి ఎన్ని సార్లు తీసుకువెళ్లిన స్పందించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా ఇదే విషయంపై జిల్లా కలెక్టర్‌తో పాటు డీపీఓ అధికారులకు ఫిర్యాదు చేయడానికి తీర్మానం రూపొందించాలని.. కోరగా తన పరిధిలోని విషయం కాదని సులువుగా మాటను దాటివేస్తున్నారన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి స్పందించి ఈ వెంచర్‌పై చర్యలు తీసుకోకపోతే జిల్లా పంచాయతీ అధికారులకు, కలెక్టర్‌కు ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కాలకంటి రవీందర్ రెడ్డి, ఎస్.జైపాల్‌రెడ్డి, ఆకుల ఆంజనేయులు, ఆకుల సత్యనారాయణ, అత్తినారం రాము, బండాల భాస్కర్, లలితమ్మ, కాల కంటి పార్వతమ్మ, బోయజ్యోతి, కల్వగురి అనిత, రామక్కపేట లలిత, తదితరులు పాల్గొన్నారు.

కాగా పంచాయతీ కార్యదర్శి రాములు వివరణ కోరగా.. పాలకవర్గం సభ సమావేశంలో సభ్యులు శ్రీ భూమి డెవలపర్స్ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని తనను కోరారని తెలిపారు. కాగా ఈ వెంచర్ పూర్తిగా హెచ్ఎండిఏ నుంచి అనుమతులు పొందిందని అందుకు సంబంధించిన పూర్తి పత్రాలను పంచాయతీకి అందించారన్నారు. ఈ వెంచర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న హెచ్ఎండీఏ పరిధిలోని విషయమని.. ఆ అంశమే సభ్యులకు వివరిస్తుండగా సభను బైకాట్ చేసి వెళ్లిపోయారన్నారు. అయినప్పటికీ పాలకవర్గం అభ్యర్థన మేరకు హెచ్ఎండిఏ రెవెన్యూ అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లడానికి నివేదిక తయారు చేస్తామన్నారు.

వినాయక మండపాలను సందర్శించిన ప్రముఖులు





నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీనగర్, కేబీఆర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డితో కలిసి శనివారం సందర్శించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీరప్ప, మాజీ ఎంపీటీసీ యాదయ్య గౌడ్,విజయ్ రెడ్డి, శ్రీనివాస్ లేబర్ కాంట్రాక్టర్, జనార్దన్, సింహచలం, నారాయణ కాలనీ వాసులు పాల్గొన్నారు.

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి శనివారం సందర్శించారు. జ్యోతినగర్, బీసీ కాలనీల్లో వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. పూజ అనంతరం భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాలమ్మ, మోహన్, సతీష్, రాకేష్, రవితేజ, శేఖర్, వెంకటేష్, శ్రీకాంత్, సింహచలం, ప్రఫుల్, జైరాం, మిథుంజయ్, చందు, శంకర్ , కాలనీ వాసులు, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ, బీరప్ప బస్తీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథులను స్థానిక బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవితేజ, సింహచలం, మహేష్, సాయి, నిఖిల్, వంశీ, నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.



కొడకంచిలో స్వచ్ఛతా శిబిరం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని కొడకంచి గ్రామంలో సర్పంచ్ శెట్టి శివరాజ్, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థి బృందాల ఆధ్వర్యంలో శనివారం స్థానికంగా స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రమదాన కార్యక్రమాలను చేపట్టారు. ప్రత్యేక సమావే శాలను నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాజ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వినాయక మండపం వద్ద భారీ అన్నదానం

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలోని గాంధీవీధిలో వినాయక నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద శనివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షులు బండి శ్రీకాంత్ గౌడ్ బృందం పూజలు నిర్వహించారు. ఈ భారీ అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకులు, యువకులు, వివిధ పార్టీల నేతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా నిర్వాహకులను పలువురు అభినందించారు.

పంట పొలాల్లో విద్యుత్ వైర్లు

నవతెలంగాణ -గుమ్మడిదల

మండలంలోని మంబాపూర్ గ్రామ పరిధిలో ఉన్న ఎంఎస్ఎన్ పరిశ్రమకు సంబంధించిన విద్యుత్ వైర్లను సమీపంలోని పంట పొలాల నుండి ఏర్పాటు చేశారు. అయితే ప్రస్తుతం ఈ వైర్లు పంట పొలాల్లో నేలకు తాకుతుండడంతో.. సంబంధిత రైతు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ పొలాల్లో మిర్చి, వరి పంటను సాగు చేస్తున్నామని.. వైర్లు నేలకు తాకుతుండడంతో పంటచేన్లలోకి వెళ్లాలంటే భయంగా ఉన్నదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే పలుసార్లు ఈ విషయాన్ని పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన స్పందించడం లేదని చెబుతున్నారు.



ఇప్పటికైనా పరిశ్రమ యాజమాన్యం విద్యుత్ అధికారుల సహాయంతో వైర్లను తొలగించాలని కోరారు.

ఆలయ ప్రహరీకి ఎంపీపీ చేయూత



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని శివనగర్ గ్రామంలో గల బసవేశ్వర స్వామి దేవాలయ ప్రహరీ నిర్మాణానికి ఎంపీపీ రవీందర్ గౌడ్ చేయూతనందించారు. సాయం కావాలని కోరగానే.. స్పందించి నందుకు స్థానికులు ఎంపీపికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీపీ రవీందర్ గౌడ్ బృందం కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింలు, మహేష్ గౌడ్, జింక రవీందర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాము, శివ యాదవ్, కృష్ణ, నవీన్, రాంచందర్, కిరణ్, రవి, సాయి, జగన్, మహేష్, హరికృష్ణ, రాకేష్, చింటు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-పుల్కల్

నేడు పుల్కల్ మండలానికి ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జిల్లా చైర్ పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి రానున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్ తెలిపారు. ఎస్ ఇటిక్యాల గ్రామంలో ఏండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న 400 మంది రైతులకు ఇనాం భూ పట్టాల ను అందజేస్తారన్నారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. కాబట్టి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం



కత్తి కార్తీక గౌడ్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్‌కు ఈసారి దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్టు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కత్తి కార్తీక వర్గం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలోని కత్తి కార్తీక గౌడ్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముందుగా ప్రతిపాదన పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. అతి తక్కువ కాలంలో దుబ్బాక నియోకవర్గస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి స్వంత ఖర్చులతో ఇందిరమ్మతో బుట్టు, ఆర్థిక సహాయాలు , వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుతూ పార్టీ బలోపేతానికి కత్తి కార్తీక కృషి చేస్తుందన్నారు. పార్టీ అధిష్టానం ఆమె చేస్తున్న పనులు, బీసీ మహిళగా తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని యావత్ దుబ్బాక ప్రజానీకం తరపున తాము పార్టీ అధినేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి ఖార్జున్ ఖర్గేలను కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయ గౌడ్ (భూంపల్లి మండల్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు), శ్రీనివాస్ గౌడ్, రెడ్డిబోయిన శ్రీనివాస్ (ముదిరాజ్), ఐరేని సాయితేజ గౌడ్, కుమ్మరి రవీందర్(నార్సింగి టౌన్ ప్రెసిడెంట్), టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నల్ శ్రీనివాసరావు, చాకలి నాగరాజు, పట్నం రాములు, బిక్షపతి, ఎల్లం, దేవరాజ్, గిరిబాబు, రాజు, నాగిరెడ్డి, అనిల్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విపంచి కళా నిలయంలో బీసీ సాధికారతపై సదస్సు



నవ తెలంగాణ-సిద్దిపేట

33 శాతం మహిళా బిల్లులో బీసీ మహిళల వాటా ఎంత అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు ప్రభాకర్ వర్మ, ఆలకుంట మహేందర్, బీసీ ఐక్య వేదిక సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు ఏర్పాటుచేసిన సత్యశోధక సమాజం ఏర్పడ్డ సెప్టెంబర్ 24న సిద్దిపేట విపంచి కళానిలయంలో బీసీ సాధికారతపై సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఆలోచన పరులారా రండి సమాలోచన చేద్దాం అనే పేరుతో బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ సదస్సులో మహిళా బిల్లులో బీసీ మహిళలకు వాటా ఎంత దక్కుతుందని, చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, జనగణన లో కుల గణన చేర్చాలనే మూడు ప్రధాన అంశాలపై సదస్సు జరుగుతుందన్నారు. ఈ సదస్సులో ఆలోచనపరులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బూర మల్లేశం, ధర్మ ప్రశాంత్, దరిపల్లి శీను, బాల్ కిషన్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

మహిళ బిల్లును సవరణ చేయాలి

డీఎస్పీ నియోజకవర్గ నాయకుడు లింగాల సురేశ్

నవతెలంగాణ-బెజ్జంకి



93 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు అయా ప్రాతిపదికన రిజర్వేషన్ కేటాయించేలా మహిళ బిల్లును సవరణ చేయాలని డీఎస్పీ నియోజకవర్గ నాయకుడు లింగాల సురేశ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక అంబేడ్కర్ చౌరస్తా వద్ద డీఎస్పీ అధ్వర్యంలో పార్లమెంట్‌లో అమోదం పోందిన 33 శాతం మహిళ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. భారత దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్య మూల సూత్రానికి విరుద్ధంగా అగ్రవర్ణాల మహిళల కోసమే 33 శాతం మహిళ రిజర్వేషన్ 2023ను పార్లమెంట్ ఉభయ సభల్లో బీజేపీ ప్రభుత్వం అమోదింప జేసి..93 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళల రిజర్వేషన్ల ప్రకారం మహిళ బిల్లును సవరణ చేయాలని లేని పక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామని లింగాల సురేశ్ అన్నారు. డీఎస్పీ నాయకులు జెరుపోతుల రవి, ఇల్లంతకుంట నాయకుడు సావనపల్లి రవి, కొడముంజ మహేందర్, యేసఫ్, ఎల్లయ్య అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

ముదిరాజ్ ర్యాలీ అనుమతికి దరఖాస్తు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ పట్టణంలో అతి త్వరలో జరగబోవు నియోజకవర్గ స్థాయి ముదిరాజ్ హక్కుల మహా గర్జన ర్యాలీకి అనుమతి కోరుతూ నాయకులు గజ్వేల్ సీఐ జాన్ రెడ్డి ని పర్మిషన్ ఇవ్వాలని కోరారు. శనివారం పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంగము నాయకులు మాట్లాడుతూ శాంతి యుతంగా గజ్వేల్ పట్టణంలో అతి త్వరలో మహా గర్జన ర్యాలీ తీయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. కమిటీ నిర్ణయం మేరకు ముందస్తు పోలీస్ అనుమతి కోరుతున్నామన్నారు. ఎవరిని హక్కులకు ఇబ్బంది కలుగకుండా ర్యాలీ నిర్వతిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ యువసేన ఉపాధ్యక్షులు గుంటుక శ్రీను, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు గుంటుక శిరీష రాజు, మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, జగదేవపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాష్ట్ర బీసీ రత్న అవార్డు గ్రహీత రాగుల రాజు ముదిరాజ్, హేమ సురేష్,పిట్ల ఆంజనేయులు, దాతరపల్లి ఉపసర్పంచ్ స్వామి, కదుర్ల దేవేందర్, చెక్కల మహేష్ కుమార్ , చంద్రం, గుంటుక రామస్వామి, పాండవుల





బాలయ్య, కేశమైన భాస్కర్ , చేబర్తి వెంకటేష్ , క్షీరసాగర్ మల్లేష్ , నాగులు , గడీల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ ఏ లో చేర్చాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ముదిరాజులను బీసీ డీ నుంచి ఏ లోకి చేర్చాలని ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం నాయకులు తెలంగాణ శాసన పరిషత్ మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ను కోరారు. హైదరాబాదులో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ముదిరాజులకు అన్ని విధాలా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకు ముదిరాజ్ అయిన పేరులో ఉన్న రాజరికం ఆచరణలో లేదని పేర్కొన్నారు. డి నుంచి ఏ లోకి మార్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయనను కోరారు. పాలనలో ముదిరాజులపై అన్ని ప్రభుత్వాలు మొండి చేయి చూపుతున్నాయని తెలిపారు. ముదిరాజుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సీట్లను ముదిరాజుల కోట ప్రకారం కేటాయించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ తాలూకా ముదిరాజ్ సంఘాల అధ్యక్షులు కొట్టాల యాదగిరి, రొట్టెలశ్రీనివాస్, శ్రీరామ మల్లేశం, మత్స శాఖా అధ్యక్షుడు ఎల్లా మల్లేశం, ప్రధాన కార్యదర్శి కదుల. ఎల్లేశం, ఆత్మ



కమిటీ డైరెక్టర్ ఎలా వెంకటేశం, కోశాధికారి రామ్ కిషన్, కార్యవర్గ సభ్యులు భేదరమైన.మల్లేశం, శ్రీరామ్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు

నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



నవతెలంగాణ-మర్కుక్

దేశంలో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు.శనివారం మండలంలోని శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన గుర్రాల విట్టల్‌కు సిఎం సహాయనిధి రూ.1,15,000 చెక్కును గ్రామ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, ఎంపీటీసీ తుమ్మల లక్ష్మి నర్సమ్మ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్యతో కలసి వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కానమైన రాజహ,వార్డు సభ్యులు, నాయకులు, తదితరులున్నారు.



నవ తెలంగాణ- గజ్వేల్

నిరుపేదలకు ఒక వరం లాంటిది సీఎం రిలీఫ్ ఫండ్ అని కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలోని 11 వ వార్డ్‌లో రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాసుజి జ్యోతికి అందజేశారు. సీఎం కేసీఆర్,మంత్రి హరీష్ రావు, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం జరిగిందన్నారు.

సమాజ సహకారంతో పాఠశాలల్లో విద్యాభివృద్ధి



విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి

నవతెలంగాణ-కొండపాక

మాజా సహకారం ఉంటే పాఠశాలలు పటిష్ట ఏర్పడి విద్యాభివృద్ధికి ఆస్కారం ఉంటుందని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి అన్నారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం జరుగుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని సందర్శించి విద్యార్థుల ప్రతిభ పాటవాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా సమిష్టిగా విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల స్థాయి పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంతో పాటు ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. సమావేశంలో విద్యార్థుల ప్రతిభా పాటవాలని ప్రత్యక్షంగా విద్యార్థుల తల్లిదండ్రులకు చూపించారు. తల్లిదండ్రుల సమక్షంలో వారి పిల్లలను పిలిపించి సమావేశంలో విద్యార్థు లను వివిధ విషయాలలో ప్రశ్నలు అడిగి విద్యార్థులచే వచ్చిన సమాధానాలతో సంతృప్తి చెందారు. చదువుతో విజ్ఞానం పెరగడంతో పాటు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి. సత్తయ్య మాట్లాడుతూ పాఠశాలని రాష్ట్రస్థాయిలో కాకుండా జాతీయస్థాయిలోకి తీసుకెళ్లడానికి ఎటువంటి చర్యలు అయినా చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉపాధ్యాయులంతా సంఘటితంగా పనిచేయడానికి సంసిద్ధత ఉన్నామన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మల్లం ఐలయ్య గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ , సిద్దిపేట జిల్లా సెక్టోరియల్ అధికారి రంగనాథ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం, రామవరం గ్రామంలో రజక కమ్యూనిటీ హాలు నిర్మాణానికి శనివారం ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ మాలోతు లక్ష్మి బీల్ నాయక్, జడ్పీటీసీ భూక్య మంగ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెసరు సాంబరాజు హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ జడ్పీ నిధుల నుంచి రూ.5 లక్షలతో రజక కమ్యూనిటీ భవన పనులను ప్రారంభించుకోవడం ఆనందాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, వార్డు సభ్యులు దొకి మంజుల, కర్ణకంటి రాజన్న, బానోత్ భాస్కర్ నాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మధుసూదన్ రేడ్డి, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజయ్య, వీరస్వామి, మహేష్ రెడ్డి, సత్యం, రాజేందర్, శ్రీకాంత్ రెడ్డి, నర్సింహా రెడ్డి, యాదయ్య, కర్ణాకర్ చందు, పర్శరాములు, మహిపాల్ రెడ్డి, సంతోష్, రామస్వామి, రజక సంఘ అధ్యక్షులు రాజయ్య, సభ్యులు మల్లేశం, రమేష్, భరత్,సమ్మయ్య, పర్శయ్య మల్లయ్య, కనకయ్య, చంద్రయ్య మల్లేశం, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో అన్నదానం



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరు వినాయక మండపం వద్ద వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.వినాయక నవరాత్రోత్సవంలో భాగంగా వెంకటేశ్వర దేవాలయం ముందు ఏర్పాటు చేసిన వినాయకుడి దగ్గర అన్నదానానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీర శివాజీ యూత్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని కృపతో వార్డు అభివృద్ధి

నవతెలంగాణ -గజ్వేల్



వినాయకుని కృపతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 16 వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ అన్నారు. శనివారం లక్ష్మీ ప్రసన్న నగర్‌లో సాయిబాబా దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండల వద్ద భాగ్యలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే వినాయకుని పండుగలోపు వార్డులో రోడ్లను ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ ప్రసన్న నగర అధ్యక్షులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండలం దర్గా గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింలు శనివారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ రాగల దుర్గయ్య పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

